www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
శుక్రవారం 18- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 211 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

## మోడీ పర్యటన ఏర్పాట్లలో ప్రభుత్వం
మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని



**అమరావతి, (నినాదం):** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్స వానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు.

5వ పేజీలో..

భారీ లాభాల్లో
## ముగిసిన స్టాక్‌మార్కెట్లు
2లో.

దృష్టి మళ్లించేందుకే...
## బీజేపీ కక్షపూరిత రాజకీయాలు
టీపీసీసీ ధర్నాలో మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, (నినాదం):** తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కక్షాపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. 12 ఏళ్ల కిందటి కేసును ఇప్పుడు తెరపైకి తీసుకురావడం వెనుకున్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, అంతర్జాతీయ స్థాయిలో తగ్గుతున్న రూపాయి విలువ, నిరుద్యోగం తదితర సమస్యలపై నిలదీస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను పణంగా పెట్టిన గాంధీ కుటుంబంపై రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారన్నారు. పార్టీ ఆత్మస్థైర్యం దెబ్బ తీసేలా రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందన్నారు. కక్షా పూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఎన్ని కేసులు పెట్టినా.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

సోనియా, రాహుల్‌లపై
## ఇడి ఛార్జ్‌షీటు
- మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్
- బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

2

2

మరోమారు రాహుల్ అమెరికా
## పర్యటన
21,22 తేదీల్లో ఖరారైనట్లు వెల్లడి



**న్యూఢిల్లీ, (నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయనపర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది.

## మట్టిలారీ ఆర్టీసీ బస్సు ఢీ
ఐదుగురి పరిస్థితి విషమం

20 మంది ప్రయాణికులకు గాయాలు



**పెద్దపల్లి రూరల్, (నినాదం) :** పెద్దపల్లి జిల్లాలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. అప్పన్నపేట అందుగులపల్లి మధ్య రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు మట్టి లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదం లో 20 మంది ప్రయాణికులు గాయపడగా, ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామం వద్ద రోడ్డు మరమత్తు పనులు జరుగుతున్నందున వన్ వే ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న బస్సును మట్టి లారీ ఢీకొట్టింది.దీంతో ప్రయాణికులను చికిత్స కోసం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఫ్యూచర్ సిటీలో
వెయ్యికోట్ల పెట్టుబడికి
# అంగీకారం
జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం
## వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ



సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబెని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.

\- హైదరాబాద్, (నినాదం)

హారిక వైద్యానికి
### సీఎం హామీ..
కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదేశాలు



8లో..

దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎలాంట్లను ఏర్పాటు చేసేం దుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆక ర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రా నిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడు తుంది. అధునాతన తయారీ

2లో..

**చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్క్ ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని ఆయన అన్నారు.**



4వేల కోట్ల ఫీజు
## బకాయిలు చెల్లించాలి
- 5 నెలల బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు..
- 3 సంవత్సరాల ఇంటి అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లుల చెల్లించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఆర్. కృష్ణయ్య , బి.సి నేతలు చర్చలు



2

సొరంగ మార్గంలో
## కొనసాగుతున్న సహాయకచర్యలు
మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు



02

ఆయారామ్..గయారామ్
## సంస్కృతి కాంగ్రెస్‌దే
ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,(నినాదం):** పార్టీ ఫిరాయింపులపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయారామ్.. గయారామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పదిమందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరా యింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను

2



ఎకో టూరిజంపై వేగంగా
## అడుగులు వేయండి



- పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు అవసరం
- అటవీ శాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం
- తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం

2

# భూ అక్రమార్కుల భరతం పడతాం
భూసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు
**భూ భారతితో వివాదాలకు శాశ్వత ముగింపు**

సదస్సులో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ / కాజీపూర్ :** భూ సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చులేకుండా పరిష్కరించే విధానం నిరంతర ప్రక్రియగా సాగుతుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ ను గురువారం ఆయన నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలం కాజీపూర్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో 2025 భూ భారతి చట్టం ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. 2020 రెవెన్యూ చట్టం వలన ప్రజలు అధికారుల చుట్టూ తిరిగారు, 2025 భూభారతి చట్టం వలన అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తారు. అంతే గాక కొత్త చట్టం వలన ప్రజలకు పైసా ఖర్చు లేకుండా పని జరుగుతుంది.ఇకపై గ్రామాలలో భూసమస్యలపై జవాబుదారీతనం లభించేలా త్వరలోగ్రామపరిపాల నాధికారుల నియామకం జరుగుతుంది.

➤ 2వ పేజీలో..




## ముందే వస్తానని...
డుమ్మా కొట్టిన విజయసాయి
- సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం
- మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి



వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు- సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది.

**విజయవాడ, (నినాదం):**

5లో..



# జగన్ అక్రమాస్తుల కేసు
దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఇడి

**అమరావతి, (నినాదం):** జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటు చేసు కుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చిం ది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నా యని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మి యా సిమెంట్స్ అక్రమంగా సున్నపు రాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ది పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది.

## కొడవలితో నరికి..
**కుమారులను చంపి తానూ ఆత్మహత్య చేసుకున్న తల్లి**

**గాజులరామారంలో దారుణం**



**కుత్బుల్లాపూర్, (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు కుమారులను చంపిన తల్లి.. తానూ ఆత్మహత్యకు పాల్పడింది. 7 ఏళ్ళ, 5 ఏళ్ల వయసున్న ఇద్దరు కుమారులను తల్లి కొడవలితో నరికి చంపింది. అనంతరం భవనంపైనుంచి దూకి తానూ ఆత్మహత్య చేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. ఘటనకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

8లో..

యంగ్ గ్లోబల్ లీడర్‌గా
## రామ్మోహన్ నాయుడు
తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన



**అమరావతి, (నినాదం):** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

5లో..

# గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత
మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన

సవాల్ విసిరిన టిడిపి
**భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు**
తోక ముడిచారంటూ భూమన ఎదురుదాడి

**తిరుపతి, (నినాదం):** టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భూమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు.



5లో..

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

**21,22 తేదీల్లో ఖరారైనట్లు వెల్లడి**

**న్యూఢిల్లీ, (నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్తున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ–లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబర్‌లో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఆ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత పరువు తీస్తున్నారని మండిపడింది.

# ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద నియంతలనే ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఒకరికి సన్నాని. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

- **మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**
- **బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి**

**హైదరాబాద్, (నినాదం):** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ–పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ–కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు–ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు.



రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్‌గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ–అమిత్‌షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమానమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు.

ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్య్ర సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

## పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ–చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీచర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు–ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు–కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఫ్యూచర్ సిటీలో వెయ్యికోట్ల పెట్టుబడికి అంగీకారం

రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుం దని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ– రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

**సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందంకొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు– వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్–టు––ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ– ఏర్పాటు– చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

# ప్రమాద బాధితులకు మెరుగైన చికిత్స

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 17(నినాదం):** రాజీవ్‌రహదారి పై జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈమేరకు గురువారం ఓప్రకటనలో వివరాలు తెలి పారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట అందుగులపల్లి శివారులో జరిగిన ఘటనలో గాయపడిన 29 మందిని జిల్లా ఆసుపత్రిలో బాధితులందరికీ ఫస్ట్ ఎయిడ్ పూర్తి చేసి,అవసరమైన వారికి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

# చిన్నారి హారిక వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి హామీ..

**హైదరాబాద్, (నినాదం):** వీధి కుక్కల దాడిలో గాయపడి కోమాలో ఉన్న నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నందికొండ మున్సిపల్‌కు చెందిన చిన్నారి హారిక వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు చిన్నారి తాత కొమ్ము రాందాసుతో అధికారులు స్వయంగా మాట్లాడారు. హారికకు మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

**పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్**

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్–1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్–1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు– తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి–కై–న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ–జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

**న్యూఢిల్లీ, (నినాదం):** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులో భాగంగా సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు–,లక్షల సంఖ్యలో అభ్యర్ధనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు– డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు– ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిపై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. వర్క్ బోర్డులో ఎటు–వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరిం చింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# భూ అక్రమార్కుల భరతం పడతాం



ఇంతవరకు అక్రమదారిలో కొంతమంది అక్రమార్కులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ, రైతుల భూములను తిరిగి వెనక్కుతీసుకుంటాం. కోర్టులో లేని భూ సమస్యలను పరిష్కరిస్తాం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సదరు ఆస్తి వివరాలు కలిగిన మ్యాప్‌ను కూడా జతచేసేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజలకు ఈ సౌకర్యం కల్పించేందుకుగాను సుమారు ఆరు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నాం. సామాన్యుల భూములకు భద్రత భరోసా కల్పించేలా భూ భారతి చట్టంలో అనేక కొత్త నిబంధనలు ప్రవేశపెట్టాం. మే 1 నుంచి నేడు పైలట్ ప్రాజెక్టులు ప్రారంభమైన 4 జిల్లాలను మినహాయించి మిగిలిన 28 జిల్లాలలో 28 మండలాలను ప్రయోగాత్మకంగా తీసుకొంటాం. తొలి 4 పైలట్ ప్రాజెక్ట్ మండలాల్లో సమస్యలను జూన్ 2వ తేదీనాడు రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తిగా పరిష్కరిస్తాం. అదేపద్ధతిని రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం. ప్రజలకు మేలు చేసే భూ భారతి చట్టాన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రయత్నించాయి. ధరణి వల్ల ఎన్నో భూసమస్యలు ఉన్న ప్రతిపక్షసభ్యులు ఈ చట్టంతో వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ఈ భూభారతి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. దీనిని ప్రతిపక్షాలు పొగడకపోయినా రైతన్నలను దృష్టిలో పెట్టుకొని దుష్ప్రచారం చేయవద్దు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఎందరో ప్రముఖుల ఆలోచనలతో అక్షర రూపం దాల్చిన భూభారతి మరో వందేళ్లపాటు వర్ధిల్లుతుందని మంత్రి పొంగులేటి అన్నారు.

**నా భర్త చనిపోయి ఐదేళ్లయినా నాకు భూమి రాలేదు**



మాది ఖాజీపూర్. నా భర్త దాసరి బాల కిష్టప్ప చనిపోయి ఐదేళ్లు అయింది. అతని పేరు మీద ఊర్లో 3 ఎకరాల పొలం ఉంది. భర్త చనిపోయాడు. ఆ భూమి నా పేరు మీద చేయండి సారూ.. అని ఇప్పుడు ఇక్కడ రాపించిన.

– మణెమ్మ, ఖాజీపూర్, మద్దూరు మండలం

**భూ భారతి తో నా సమస్య తీరుతుందని ఆశిస్తున్నా**



మా నాన్న మైనుద్దీన్ చనిపోయి చాలా సంవత్సరాలు అయింది. నాన్న పేరిట ఉన్న ఎకరా భూమి నా పేరిట విరాసత్ చేసుకోవాలని ధరణి ద్వారా దరఖాస్తు చేసుకున్నాను. మూడేళ్లుగా మద్దూరు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఇప్పటికి విరాసత్ కాలేదు. ఇప్పుడు కొత్తగా భూభారతి పోర్టల్ ద్వారా నా సమస్య తీరుతుందని దరఖాస్తు చేసుకున్నా.. విరాసత్ అవుతుందని ఆశిస్తున్నా..

**ఎం. డీ. రహీమ్,**
**ఖాజీ పూర్, మద్దూరు మండలం.**

## అన్నదమ్ములకు భాగ పరిష్కారం కాలేదు



1991 లో అప్పటి ప్రభుత్వం మా నాన్న వాళ్ళకి 3 ఎకరాల పొలం ఇచ్చింది. మాది ఉమ్మడి కుటుంబం కావడంతో మా పెద నాన్న గొల్ల చంద్రప్ప పేరిట ఆ 3 ఎకరాల భూమి ఉంది. ఇప్పుడు మా నాన్న గొల్ల మొగులప్ప, చినాన్న నర్సప్ప కు ఒక్కో ఎకరా పొలం రావాలి. ధరణిలో దరఖాస్తు చేసినా ఇప్పటికీ మా పెద నాన్న పేరుతోనే ఆ 3 ఎకరాల భూమి చూపిస్తోంది. ముగ్గురు అన్నదమ్ములకు ఒక్కొక్కరికి ఒక ఎకరా భూమి చేసి భాగ పరిష్కారం చేయాలని కొత్త చట్టం ద్వారా దరఖాస్తు చేశా.

– ఆశప్ప, ( గొల్ల మొగులప్ప కొడుకు), ఖాజీపూర్.

## నాన్న చనిపోయినా మా అమ్మ పేరిట భూమి కాలేదు



మా నాన్న పేరు పిచ్చకుంట్ల వెంకటప్ప. ఆయన చనిపోయి 5 ఏళ్లు అవుతోంది. కానీ మా నాయన పేరు మీద ఉన్న ఎకరా భూమి మా అమ్మ పెంటమ్మ పేరిట చేసుకుందుకు ధరణి లో దరఖాస్తు చేసి ఎన్నో సార్లు తహసిల్దార్ ఆఫీస్ కు వెళ్ళినా ఇప్పటికి పని కాలేదు. మళ్ళీ ఇప్పుడు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేశా.

– కృష్ణప్ప, ( వెంకటప్ప కొడుకు), ఖాజీపూర్.

## కొన్న భూమికి ఇంకా పాస్ బుక్ రాలేదు



మా ఊరిలోనే రాములు అనే రైతు నుంచి నేను ఎకరా పొలం కొన్నాను. రిజిస్ట్రేషన్ కాగితాలు కూడా ఉన్నాయి. కానీ రైతు రాములు చనిపోయిన తర్వాత ఆ భూమి ఆయన కొడుకు భీములు మీద పాస్ బుక్ వచ్చింది. డబ్బులు పెట్టి కొన్న భూమిని నా పేరిట చేసి పాస్ బుక్ ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయం చుట్టూ రెండేళ్ల నుంచి తిరుగుతున్నా.. పని కాలేదు. ఇప్పుడు భూ భారతి అంటున్నారు. మళ్ళీ దరఖాస్తు చేసుకున్నా.. నా భూమి నాకు వస్తుందనే నమ్మకం కలుగుతుంది.

–శరణప్ప, రైతు, ఖాజీ పూర్, మద్దూరు మండలం.

# ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయండి

**- పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు అవసరం**
**- అటవీ శాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం**
**- తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం**

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. విదేశీయులను కూడా ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని సూచించారు. దీనికి సంబంధించి అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు కీలకమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. గురువారం తెలంగాణ సచివాలయంలోని అటవీ మంత్రి శాఖ పేషిలో 'తెలంగాణ హరిత నిధి' రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్‌ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలూ సింగ్ మేరు, డాక్టర్ సువర్ణ(క్యాంపా), సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ ప్రభాకర్,(సీసీఎఫ్), పలు జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ సహా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చించారు. నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం, నీళ్లు పోయడం, సంరక్షించడం, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ వంటి అవసరాలకు మంత్రి సురేఖ ప్రత్యేక సూచనలు చేశారు. 2024–25 హరిత నిధి బడ్జెట్, 2025–26 బడ్జెట్ మీద మంత్రి అనుమతులను అధికారులు స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, మన రాష్ట్రం పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఏమైనా పెండింగ్ అంశాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫారెస్ట్ ఫైర్స్ మీద కూడా సమావేశంలో చర్చ జరగ్గా వాటిని తగ్గించేందుకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలపై మంత్రి ఆరా తీశారు. వీటిపై రానున్న రోజుల్లో మరింత శాస్త్రీయంగా ముందుకు వెళ్ళేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

**వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు**

రాష్ట్రంలో వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఒకసారి వనాలను వీడిన వానరాలు మళ్ళీ అడవి బాట పట్టవని, అందువల్ల వాటి కోసం కొన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. హరిత నిధిలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో ఇచ్చే మొక్కల్లో ఎక్కువగా వానరాలు తినే మొక్కలు అందజేయాలని సూచించారు. దాని వల్ల వాటిని సంరక్షించినట్టు అవుతుందని చెప్పారు. ఈ విషయంపై సమగ్రంగా నివేదికలు తయారు చేసుకోని ముందుకు వెళ్ళాలని అన్నారు.

**సొరగం మార్గంలో**

# కొనసాగుతున్న సహాయకచర్యలు

**మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు**

**అచ్చంపేట,(నినాదం)** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ–1, డీ– 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ–2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ–బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ–2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు–వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకి పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు– తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు– చేసినట్లు–, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు–, సహాయక చర్యల్లో పాల్గొంటు–న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు– పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**భారీ లాభాల్లో**

# ముగిసిన స్టాక్‌మార్కెట్లు

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు– ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు– (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు– పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1–2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్–టె–ల్, ఒఈఒఈఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, –టె–క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా ఓ÷ఔ స్టీల్ నష్టపోయాయి.

**4వేల కోట్ల ఫీజు బకాయిలు**

# చెల్లించాలి

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో ఆర్. కృష్ణయ్య , బి.సి నేతలు చర్చలు**

**హైదరాబాద్,(నినాదం):** రాష్ట్రంలోని 20 లక్షల మందిఇంజనీరింగ్/మెడిసిన్/పీజీ/డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 4వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని, 5 నెల బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, 3 సంవత్సరాలు ఇంటి అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లుల చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మరియు బృందం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి చర్చలు జరిపారు. ఈ ప్రతినిధి వర్గంలో నీల వెంకటేష్, అంజి, గొరిగె మల్లేష్, సతీశ్, రాజేందర్, అనంతయ్య, ఉమేష్ తదితరులు. పా ల్గొన్నారు. ఆర్. కృష్ణయ్య ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడిసిన్, డిగ్రీ, పిజి కోర్సులు చదివ ఎస్సీ/ఎస్టీ/బిసి/ మైనారిటీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు స్కీ ము ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగాయుంది.కానీ ప్రభుత్వంసకాలంలో బడ్జెటు విడుదలచేయకపోవడంతో గత3 సంవత్సరాలుగా 4శాఖలలో కలిపి 4,000 కోట్ల బకాయిలు పేరుక పోయాయి. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివే బిసి/ఈబిసి/ఎస్సీ/ఎస్టి విద్యార్థుల 4,000 కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు.

అలాగే 5 నెలలుగా బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు – 3 సంవత్సరాల నుండి అద్దె భవనాల బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు,



ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసే పరిస్థితి ఏర్పడింది.దాదాపు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 3 సంవత్సరాల నుండి అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి. కొందరు హాస్టల్ యాజమానుల అద్దె చెల్లించకపోతే ఖాళీ చేయమని అడుగుతున్నారు.

హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత సంవత్సరం నుండి పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. వీదేశాలలో చదువుచున్న బిసి/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థుల స్టై ఫండ్ బకాయిలు ఇవ్వక పోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువతున్నారు. వారి బకాయిలు వెంటనే చెల్లించాలి.

మంత్రి ఆదేశాలు .. హాస్టల్ మెస్ బిల్లులు, అద్దె బకాయిలు 3,4రోజులలో విడుదల చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణకు ఆదేశించారు.

**LOST OF DOCUMENT**

I, B.K. DWARAKANATH, S/o. B.K. Ramachandra Rao, R/o. H.No. 304, MRHB Colony, Second Cross, Bangalore, Karnataka. My original Regd. Sale Deed Doc. No. 28/1990, Dt: 04-01-1990 have been lost by me while travelling from Bangalore to Hyderabad. I have lost it at Patancheru on 01-04-2025. If anybody found please Contact:

**9951231030**

**IN THE COURT OF THE VIII ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT COURT AT L.B. NAGAR**

**O.P.NO. 621 OF 2023**

**BETWEEN:**
Smt. Danne Parvathamma and others — PETITIONERS
**AND**
T.S.R.T.C and others — RESPONDENTS

**NOTICE**

To
Bollu Yadaiah, S/o. Venkataiah, Age 54 years, Occ: Driver, of Crime Vehilce,R/o. 1-10. Thulekalan Pethulla Village,Ibrahimpatnam (M), R.R.Dist. — Respondent No.3

Saritha Nam, W/o. K. Govinda Reddy, Age Major, Occ: owner of Crime Vehilce,R/o. 8-7-91/86, Plot no. 40, Padmavathinagar colony, saroornagar (M), R.R.Dist. — Respondent No.4

Please take notice that the above said petitioners have filed the above case for the death of their MOTHER in a road accident aganist the respondents. in the above said case is coming for Respondent No.3 and 4 appearance on **25-4-2025** Hence your hereby informed to appear before the above said court on **25-4-2025** at about 10-30 A.M in person or through your counsel failing which the matter will be decided in your absence according to law.

**(By order of the court)**

K.SADANANDAM
Advocate
R/o. 16-11-418/3/2, Moosarambagh, Dilsukhnagar, Hyderabad-36
Cell No. 9848504133

# నిరుపయోగంగా భూసార పరీక్ష కేంద్రం

- ఏడాదిన్నర అయినా సమకూర్చని పరికరాలు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం



శంకుస్థాపన చేసిన శిలాఫలకం



ప్రారంభోత్సవం చేసిన శిలాఫలకం




భూసార పరీక్షా కేంద్ర భవనం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లాలో రైతుల సౌకర్యార్థం నిర్మించిన భూసార పరీక్షా కేంద్రం నిరుపయోగంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం సమీపంలో 18-8-2021న రూ.81 లక్షల 20వేలతో భూసార పరీక్షా కేంద్రానికి శంకుస్థాపన చేశారు. 29-9-2023 న అప్పటి మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు భూసార పరీక్ష కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. అప్పటినుండి నేటి వరకు ఏడాదిన్నర పూర్తయిన భూసార పరీక్ష కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. అప్పటి ప్రభుత్వం రైతులకు వెన్ను దన్నుగా ఉండాలన్న ఉద్దేశంతో భూసార పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. తదనంతరం ఎన్నికల రావడం బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భూసార పరీక్షా కేంద్రం వైపు ఎవరు కూడా కన్నెత్తి చూడలేదు. రైతులు ఏ పొలంలో ఏ పంటలు వేయాలన్న వ్యవసాయ అధికారులు మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తారు. ఏ నేలలో ఏ పంటలు వేయాలో వ్యవసాయ అధికారులు సూచిస్తే రైతులు అవి పాటించి పంటలు పండించేవారు. కానీ ప్రభుత్వం మంచి లక్ష్యంతో నూతనంగా భూసార పరీక్ష కేంద్ర భవనం నిర్మించిన వినియోగంలోకి తేవడంలో విఫలం చెందారనే విమర్శలు వస్తున్నాయి. భూసార పరీక్షా కేంద్రం పక్కనే రైతు వేదిక భవనం, ఏడిఏ కార్యాలయం ఉంది. ఆయా కార్యాలయాలకు వచ్చి పోయే రైతులకు, అధికారులకు తాళం వేసి ఉన్న భూసార పరీక్ష కేంద్రం దర్శనం ఇస్తున్నది. భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు, ముడిసరుకు లేక పోవడంతో భూసార పరీక్ష కేంద్రం నిరుపయోగంగా మారింది. చివరకు భవనం వినియోగంలోకి తేకుంటే శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. పంటల దిగుబడులు గణనీయంగా పెరగాలంటే వ్యవసాయ శాఖ అధికారులు మట్టి నమూనాను సేకరించి ఏ నేలలో ఏ పంటలు వేయాలో సూచిస్తే ఆ పంటను రైతులు వేసి అధిక దిగుబడులు పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. భూసార పరీక్ష కేంద్రంలో పరీక్షలు నిర్వహించాలంటే పరికరాలు, ముడి సరుకులు ప్రభుత్వం సమకూర్చవలసి ఉంది. భూసార స్వభావం తెలవక రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వల్ల పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది. పరీక్షలు నిర్వహించి ఏ పంట అవసరమో.. ఏం మోతాదులో ఎరువులు వేయాలో తెలుసుకొని వేస్తే పంట దిగుబడి పెరుగుతుందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూసార పరీక్ష కేంద్రంలో మట్టి పరీక్షలను నిర్వహించేందుకు పరికరాలు, ముడి సరుకులు సమకూర్చాలని జిల్లా రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్ ను వివరణ కోరగా భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు, ముడిసరుకు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపామని చెప్పారు. ప్రభుత్వం నుండి పరికరాలు వచ్చిన వెంటనే మట్టి పరీక్షలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

**Altum Credo Home Finance**
**అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లోర్ నెం.7, కల్పతరు ఇన్ఫినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణె-411005, మహారాష్ట్ర (ఇండియా)

**అనుబంధము-4 - స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (**SARFAESI చట్టం 2002**) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (**"ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్"**) లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసుల ప్రకారము రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) (ఇకముందు రుణగ్రహీతలుగా రిఫర్ చేయబడును) నోటీసులో తెలిపిన మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు విధంగా సదరు చట్టంలోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుసుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా/ భౌతికంగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని మరియు ఆస్తితో జరిపే ఏవేని వ్యవహారములు దిగువ తెలిపిన మొత్తాన్ని మరియు దానిపై వడ్డీకి సంబంధించి **ACHFL** చార్జీకి లోబడి ఉంటాయని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ- రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు / రుణ ఖాతా నెం. | |
|---|---|
| దీరావత్తు జ్యోత్స్న (దరఖాస్తుదారు) దీరావత్తు రమేష్ (సహ-దరఖాస్తుదారు) ఖాతా నెం.**S169204000027** | |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ** | |
| ఉప రిజిస్ట్రేషన్ జిల్లా హుజూర్‌నగర్ పరిధిలో సజ్జాపురం గ్రామం మరియు బెట్టె తండా గ్రామ పంచాయతి బ్లాక్ నెం.2 మరియు పాలకీడు మండలం వద్ద 173 చ.గ.ల విస్తీర్ణంలో ఇం.నెం.3-179తో గల ఆవరణములో 594 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి 04 సం॥ల క్రితంనాటి భవనం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సీసీ రోడ్డు, **పడమర:** సీసీ రోడ్డు, **దక్షిణం:** దీరావత్తు నాగేశ్వర రావు గృహము, **ఉత్తరం:** దీరావత్తు శ్రీను గృహము. | |
| **డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం** | |
| **08.02.2025. రూ.6,58,793.59** (రూపాయలు ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల తొంభై మూడు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే) | |
| **ఎన్‌పిఎ తేది.29.01.2025** | **స్వాధీనతా తేది.17.04.2025** |

**రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**

రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)ను హెచ్చరించడమేమనగా ఆస్తి బహిరంగ వేలము/ టెండర్ల ద్వారా ఇక మీదట ఎప్పుడైనా విక్రయించవచ్చును. మరియు అందువలన సెక్యూరిటీ (ఇంటరెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 6, 8 & 9 క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

సం/-
ప్రదేశం : హుజూర్‌నగర్, తెలంగాణ — అధీకృత అధికారి
తేది: 18.04.2025 — అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

**UNITY** Small Finance Bank
**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ సహ-రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ సహ రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. పెరుమళ్ళ ఎంటర్‌ప్రైజెస్, 2. శ్రీ పెరుమళ్ళ అవినాష్ రెడ్డి, 3. శ్రీమతి పెరుమళ్ళ కవిత, రుణ ఖాతా నెం.CFSLHYD-LOAN000005000154, స్వాధీనత రకం : లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది : 17.04.2025 | డిమాండ్ నోటీస్ తేది: 11.11.2024, తేది: 11.11.2024 నాటికి రూ.16,36,187.94 (రూపాయలు పదహారు లక్షల ముప్పై ఆరు వేల ఒక వంద ఎనభై ఏడు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |

**తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ : దిగువ తెలిపిన విధంగా స్థిరాస్తి యావత్తు:**తెలంగాణ రాష్ట్రం-500059, హైదరాబాద్, సైదాబాద్, శంఖేశ్వర్ బజార్, సరస్వతీ నగర్ వద్దవున్న వార్డ్ నెం. 17 & బ్లాక్ నెం. 1లోని మున్సిపల్ నెం. 17-1-391/టి/190గల ఆవరణములలోని సర్వే నెం.లు 137/1, 137/2 & 137/5 లలో భాగంగా ఏర్పడివుండి ప్లాట్ నెం. 190లోని మొత్తం 240 చ.గ.ల విస్తీర్ణంలో 25.08 చ.మీ.లకు సమానమైన 30.00 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్య వాటాతోపాటు 1052 చ.అ.ల (కామన్, బాల్కనీ ఏరియాలతో కలుపుకొని) ప్లింత్ ఏరియాతో "సిరి నివాస్"గా పిలువబడే నివాస భవనములో మున్సిపల్ నెం.17-1-391/టి/190/320 గల 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 302లోని యావదాస్తి. **సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** స్టెయిర్‌కేస్ & ప్యాసేజ్, **తూర్పు:** ప్యాసేజ్, **పడమర:** ఖాళీ ప్రదేశం.

తేది: 18.04.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## దుద్యాల మండల ఏఓగా నాగరాజు బాధ్యతలు స్వీకరణ



**కొడంగల్, ఏప్రిల్17 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండల వ్యవసాయ అధికారిగా గురువారం ఏస్.నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఏఓగా బాధ్యతలు నిర్వహించిన హిమబిందు తాం దూరుకు వెళ్ళారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు మాట్లాడుతూ, రైతులకు అందు బాటులో ఉంటానని, విధి నిర్వహణలో బాధ్యతగా పని చేస్తానని ఆయన తెలిపారు

# నీతి నిజాయితీకి నిలువుటద్దం పొదెం వీరయ్య

- ఆదివాసీ బిడ్డ పొదెం వీరయ్యను విమర్శించే నైతిక హక్కు నీకు లేదు
- ఖబర్దార్ మైల జయరాం రెడ్డి
- ఆదివాసీ ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ



**మంగపేట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** నీతి నిజాయితీకి నిలువుటద్దం, ఆదివాసి బిడ్డ, సీనియర్ శాసనసభ్యుడిగా పని చేసిన పొదెం వీరయ్యను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డికి లేదని, మైల జయరాం రెడ్డి వెంటనే పొదెం వీరయ్యకు క్షమాపణ చెప్పాలని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు అన్నారు. గురువారం స్థానిక విలేకర్లతో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల నాయకులు మాట్లాడుతూ ములుగు జిల్లా అభ్యున్నతికి అత్యంత కృషి చేసిన వ్యక్తి సీనియర్ శాసనసభ్యుడిగా పని చేసిన పొదెం వీరన్న ఆదివాసీ జాతికే ఆదర్శమన్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బతికించింది మా ఆదివాసీ, గిరిజన నాయకుడు పొదెం వీరన్న అనే విషయాన్ని మరిచిపోయావా అని ప్రశ్నించారు. ఒక ఆదివాసి బిడ్డ మరణిస్తే కనీసం పరామర్శకు కూడా వెళ్లలేని నువ్వు ఒక ఆదివాసీ నాయకుడు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి వచ్చిన వ్యక్తిపై ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పొదెం వీరన్నపై మైల జయరాం రెడ్డి చేసిన విమర్శలను మైల జయరాం రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు నీకు కనబడలేదా అని అడిగిన వాడివి ఎంతమంది కాంగ్రెస్ పార్టీ లీడర్లు పొదెం వీరన్నతోపాటు వచ్చారని తెలుసుకోలేక పోయావా ? అసలు నిన్ను మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించింది ఎవరు అనేది మర్చిపోయావా అని ప్రశ్నించారు. మీలా సీనియర్ సీనియర్ అని చెప్పుకోవాల్సిన అవసరం పొదెం వీరన్నకి లేదని, పొదెం వీరన్న కాంగ్రెస్ పార్టీని బతికించాడు అన్న విషయం రాష్ట్రం మొత్తం తెలుసని, మైల జయరాం రెడ్డి ఈ విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. ఒక పరామర్శకు వెళ్ళినప్పుడు ఇతర పార్టీ నాయకులు కూడా అదే పరామర్శకు వస్తే దాన్ని కూడా విమర్శించే నీకు ఉన్న సంస్కారం ఈ మండల ప్రజలకు అర్థం అయిపోతుందన్నారు. తనతోపాటు ప్రయాణం చేసిన వారిని వదిలేసే గుణం వున్న స్వార్థ నాయకులతో మీరు తిరుగుతున్నారని, పొదెం వీరన్నకాదని, అది మా జాతి సంస్కారం కాదన్నారు. భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ములుగులో బిఆర్ఎస్ పార్టీ అని మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో నువ్వు ఆలోచించుకో, ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అని ఎగిరేసుకొని తిరిగే నాయకులు ఎవరు, పుట్టిన కాడి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారనేది ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వందల కోట్ల రూపాయలు ఆశ చూపినా నీతి, నిజాయితీ గల నాయకుడు కాబట్టే మా వీరన్న పార్టీ మారలేదని, పార్టీ మారిన నాయకుల్ని వెనకేసుకుని మీలాంటి వాళ్లు తిరగబట్టే కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు మరణించిన పరామర్శించలేని ఈ పరిస్థితి ములుగు నియోజకవర్గంలో దాపరించిందన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే రాజకీయం అని మాట్లాడడానికి, ఒక ఆదివాసి నాయకుడిని కించపరచడానికి నీకు ఎంత ధైర్యం ఇదే ప్రవర్తన కనుక కొనసాగితే మంగపేట మండలంలో నిన్ను, నీ కోటరీని తిరగనివ్వమని హెచ్చరించారు. ఇలాంటి పిచ్చి మాటలు, చిల్లర రాజకీయాలు మా మంగపేట మండలంలో చేస్తే సహించబోమని, ఇవాళ పొదెం వీరన్నాను అన్న వాళ్ళు రేపు మా ఆదివాసి బిడ్డ సీతక్కను అనరా అని ఆదివాసి సంఘాల నాయకులు వాపోయారు. ఆదివాసి నాయకులపై ఇలాంటి చిల్లర రాజకీయాలు మాట్లాడకుండా మానుకోవాలని, మైల జయరాం రెడ్డి వెంటనే పొదెం వీరన్నకు క్షమాపణ చెప్పాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, నాయకులు అన్నెబోయిన సమ్మయ్య, తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, కొమరం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చలో వరంగల్ సభ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై ఛలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల కాలంలో బంగారుమయంగా మార్చారని అన్నారు. స్వల్ప ఓటు శాతంతో మనం అధికారాన్ని కోల్పోయినా అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలియని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఇంతలా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారే స్థాయికి చేరిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకముందు తెలంగాణ తల్లికి కెపి.వివేకానంద్, శంభీపూర్ రాజు, రాగిడి లక్ష్మారెడ్డి లు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## పిడుగు పాటుకు 20 గొర్రెలు మృతి



**కొడంగల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** పిడుగుపాటుకు 20 గొర్రెలు మృత్యు వాత పడిన ఘటన బొంరాస్ పేట్ మండలం లోని బుర్రీ తండా గ్రామ పంచాయతీ పరిధి లోనీ మైసమ్మ గడ్డ తండా పరిసర ప్రాంతంలో చోటు చేసుకుంది. తండాకు చెందిన బాధితుడు పీక్యా నాయక్ తెలిపిన వివరాల మేరకు గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులు మరియు గాలి వాన బీభత్సం తో అకాల వర్షం కురిసింది. దీంతో తండా పరిసర ప్రాంతం లోని తన పొలంలో మేత మేస్తున్న 50 గొర్రెలు మర్రి చెట్టు కిందకు వెళ్లగానే చెట్టు పై పిడుగు పడి 15 గొర్రెలు అక్కడి కక్కడే మృత్యు వాత పడ్డాయి. 5 గొర్రెలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తున్నాయి. ప్రకృతి ప్రకోపం తో తనకు దాదాపు 2లక్షల రూపాయలు నష్టం కల్గిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నష్ట నివారణకై ప్రభుత్వం ఆర్థికంగా తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

## కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాధరణ

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- హైదర్‌గూడ ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్17,(నినాదం న్యూస్):** ఏఐసీసీ అగ్రనాయకులు సోనియాగాంధీ రాహుల్ గాంధీ పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జిషీట్ లో ఈడి చేర్చడానికి నిరసనగా హైదర్ గుడా ఈడి కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా కార్యక్రమం నిర్వహించింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలిగా బయలుదేరి వెళ్లారు. దేశంలో కాంగ్రెస్ పార్టికి, రాహుల్ గాంధి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక బిజెపి రాజకీయ కక్షసాధింపులకు దిగుతుందని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడి, ఐటి సిబిఐ లను ఆయుధాలుగా వాడుతుందని గత పదేళ్ల లో ఈ సంస్థలు పెట్టిన కేసులు గమనిస్తే 95 శాతానికి పైగా కేసులు కేవలం ప్రతిపక్షాలు, బిజెపి యేతర పార్టీల వారిపైనే నమోదు చేసిందని ఎమ్మెల్యే చెప్పారు. బిజెపిని ప్రశ్నిస్తే కేసులు పెడుతుందని ప్రతీకార చర్యలకు దిగుతుందని, బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన పనులు గురించి చెప్పుకోవడానికి ఏమి లేక ప్రజలను సమస్యల నుంచి డైవర్ట్ చేయడం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హైదర్‌గుడా ఈడి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు.

# రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేత



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** లక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కాప్రా ఈసీఐఎల్ కాలనీలో, గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల లేమితో పాటు డ్రైనేజ్ సదుపాయాలు సరిగా లేక, మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడం వల్ల కాలనీ వాసులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదు. ఈ సమస్యల పరిష్కారం కోసం లక్ష్మీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. వీరితో పాటు కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్, మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యతో పాటు డ్రైనేజ్ సమస్యను కూడా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, కాలనీవాసుల సహకారంతో సమస్యల పరిష్కారానికి పూర్తి ప్రణాళిక రూపొందించి, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించేలా.. అధికారులు కృషి చేయాలి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉంటూ, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని, అన్ని కాలనీలను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా నియోజకవర్గంలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజి, మంచినీటి వసతి, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలన్నారు. అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్లు వేయాలని తెలియచేశారు. అంతర్గత రోడ్లను త్వరితగతిన రోడ్లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే రాబోయే వర్షాకాలంలోపు నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలన్నారు. కూడలీలు, చెరువుల సుందరికరణ చేపట్టాలని, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ మెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఫూట్ పాత్ ల అక్రమాలను తొలగించాలని, ఫూట్ ఫాత్ ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, బాటసారులకు ఇబ్బంది లేకుండా చూడలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జి కే డి ప్రసాద్, ఈఈ ఇంద్ర బాయి, డిఈ దుర్గ ప్రసాద్, డిఈ విశాలాక్షి, డిఈ శ్రీదేవి, ఏఈ జగదీష్, ఏఈ ప్రశాంత్, ఏఈ రషీద్, ఏఈ ప్రతాప్, ఏఈ సంతోష్, ఏఈ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రైతులు పండించే చిట్ట చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. వేలేరు, ధర్మసాగర్ మండల కేంద్రాలలో పీ.ఏ.సీ.ఎస్ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండేటి రాజేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది.కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# చదువుకునేదా! కొనేదా?

ఈ ప్రపంచంలో రోజురోజుకు ఎన్నో విధాలుగా ఎన్నో రంగాలలో అనేకమైన మార్పులు సంతరించుకుంటున్నాయి. కానీ కొన్ని వ్యవస్థల్లో మాత్రం మార్పు రాకుండా ఉండి అలానే కొనసాగుతున్నాయి.అవి నిర్ణయించుకున్న లక్ష్యాలను ధ్యేయంగా చేసుకొని ముందుకు సాగుతున్నాయి.ఆ ప్రయాణంలో మానవత విలువలను ,మంచిని కాలరాస్తున్నాయి.అందులో ప్రధానమైన రంగం విద్యారంగం. ఈ రంగం కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల మధ్య నలుగుతూ కాసుల పంట పండిస్తుందనే ఆలోచన ప్రజల్లో మొదలైంది .కార్పొరేట్ శక్తుల నియంతృత్వ ఆలోచనలతో నేడు విద్య విలవిలలాడుతుంది.పూర్వం విద్యాలయాలు, గురుకులాలు ఎన్నో ఆశ్రమాలు కేవలం వ్యక్తిత్వ నిర్మాణానికి మానవత విలువలకు పెద్దపీట వేస్తూ ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా విద్య బుద్ధులతో పాటు విచక్షణమైన జ్ఞానాన్ని, విలక్షణ, జ్ఞానమైన బోధన చేసేవారు. కానీ నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారాయి .మారుతున్న కాలంతో పాటు సాంకేతికతను, పాశ్చాత సంస్కృతిని అందిపుచ్చుకొని చదువుకునే వారు కాస్త చదువు కొనేవారుగా మారారు. అనడంలో సందేహం లేదు. విపరీతమైన మానసిక ఒత్తిడులు మధ్య మితిమీరిన ప్రణాళికల సమయపాలనలతో నేడు విద్యా విధానం విద్యార్థి లోకం అయోమయ స్థితిలో కృంగిపోతుంది. అడ్డు అదుపు లేని ఆలోచనతో విద్యార్థులకు తల్లిదండ్రులకు స్థాయికి మించిన ఆశలతో ప్రలోభాలతో ఏరవేసి వారి ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో విద్య అనే వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా దిగ్విజయంగా



విరాజిల్లుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆనంద డోలికల్లో తెలి ఆడుతున్నాయి.నేటి కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఆలోచన సరళిని మార్చుకోకుండా అతి దారుణమైన పంథాను కొనసాగిస్తూ విద్యాలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి ఆర్థిక కార్యకలాపాలను జోరుగా సాగిస్తున్నాయి. అడ్మిషన్ల వేటకు పిఆర్ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మారుమూల ప్రాంతాలను, పల్లెలను సైతం కార్పొరేట్ విద్యా భూతం వేటాడుతుంది. ప్రాథమిక విద్య నుండి మొదలుకొని ఉన్నత స్థాయి విద్య వరకు పేద ,ధనికవర్గాల భేదం లేకుండా ఫీజుల దోపిడీకి తెరతీస్తుంది.బహుళా అంతస్తుల్లో హాస్టల్ వసతిని చూపుతూ ఆధునిక హంగులని,సాంకేతిక నైపుణ్యంతో కూడిన విద్యాబోధన అని చెబుతూ అమాయకపు తల్లిదండ్రులను ఆర్థికంగా కొల్లగొడుతూ పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇదే కాకుండా ఉన్నత విద్యను పూర్తి చేసిన విద్యావంతులను నిరుద్యోగ యువతను సైతం కార్పొరేట్ మహమ్మారి వేధిస్తుంది.ఉద్యోగాల పేరా వారి సంస్థల్లో స్థానం కల్పించి అవసరాలకు వారి నైపుణ్యాలతో పాటు విద్యాసంస్థల అభివృద్ధికి వాడుకొని విపత్కరమైన కరోనా లాంటి పరిస్థితుల్లో విద్యావంతులను రోడ్డు పాలు చేసిన అపకీర్తి ఈ కార్పొరేట్ శక్తులకు ఉంది.కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యావిధానాన్ని, విద్యారంగానికి సంబంధించిన పరిపాలనను సైతం తమ కనుసన్నల్లో నియంత్రించుకుంటూ విద్యా అనే వాణిజ్య రంగంలో తనదైన శైలిలో విజయబావుటను ఎగరవేస్తుంటే పాలకులు మాత్రం చోద్యం చూస్తున్నారు. విద్యాపరమైన పాలన యంత్రాంగాన్ని కూడా వారికి సానుకూలంగా మార్చుకుంటూ అనుకూలమైన ప్రకటనల ప్రచారంతో పలు రకాల ప్రలోభాలతో ప్రసన్నం చేసుకుంటూ కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాప్తిని విస్తరించుకుంటున్నారు. విద్యాశాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల చేయూతతో పాలకులు వీటికి కాపు కాస్తుడటంతో కార్పొరేట్ శక్తుల ఆగడాలు విపరీతంగా పెరిగాయి. టెక్నో ఈ టెక్నో ,డిజీ ,ఒలంపియాడ్ ఐఐటీ అనే ఆకర్షించే పేర్లతో జనాలను ఆకట్టుకుంటూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో అయోమయానికి గురి చేస్తున్నారు. విద్య అనేది వ్యక్తిత్వ నిర్మాణంతో పాటు ఉన్నతమైన ఆలోచనలకు ఆచరణకు నాంది కావాలి.దేశ సమగ్రతకు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలి తప్ప నేడు విద్యా అనేది కార్పొరేట్ శక్తుల వాణిజ్య వనరుగా మారి కేవలం మార్కులకు, ర్యాంకులకు పట్టం కడుతూ విలువలను పారేస్తున్నారు. లక్షలలో ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించకుండా మానసికంగా వేధిస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా ఫీజుల నియంత్రణపై పాలకులు పూర్తిస్థాయిలో ఒక సమగ్రమైన కార్యచరణ రూపొందించాలి. కార్పొరేట్ విద్యాసంస్థల అరాచకపు ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థను వ్యాపార ధోరణితో చూసే విద్యాసంస్థలను ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి రాబోయే తరాలకు విద్య పట్ల విద్యా వనరుల పట్ల గౌరవాన్ని పెరిగేలా చర్యలు చేపట్టాలి.



**-వంశీకృష్ణ గౌడ్ బండి**
**ఎబివిపి పూర్వ విద్యార్థి**
**నాయకులు రంగయ్యపల్లి, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, 9550837962**

# దేవస్థానాలు ధర్మస్థానాలు కావాలి

### ధర్మ కర్తలకు అవగాహన ఉండాలి

భారతీయ సంస్కృతిలో దేవాలయాలు శాశ్వత విలువలకు నిలయాలు. ఇవి భక్తి, సంస్కృతి, సమాజ సేవకు కేంద్ర బిందువులుగా ఉన్నాయి. ఈ దేవస్థానాల నిర్వహణ, అభివృద్ధికి బాధ్యత వహించే వ్యక్తులు ధర్మకర్తలు. వీరి పాత్ర కేవలం నిర్వహణ పరంగా మాత్రమే కాక, సమాజ విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా ఉన్నదనేది మరువరాని విషయం.తెలుగు రాష్ట్రాల్లోని హిందూ దేవాలయాల ధర్మకర్తల నియామకాల్లో కొన్ని ఉమ్మడి అంశాలలో...ధర్మకర్తలు హిందువులై ఉండాలి. వారికి దేవాలయ వ్యవహారాల నిర్వహణలో ఆసక్తి, సామర్థ్యం ఉండాలి. సత్ప్రవర్తన కలిగి ఉండాలి. ఆర్థిక స్థిరత్వం కలిగి ఉండాలి. ధర్మకర్తల మండలి సభ్యుల సంఖ్య దేవాలయం యొక్క ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా 5 నుండి 15 మంది వరకు సభ్యులు ఉండవచ్చు. రిజర్వేషన్లు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు) తప్పనిసరిగా ఉంటాయి. ప్రధాన అర్చకులు ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు.ధర్మకర్తల విధులు ఆయా దేవస్థానాల నియమ నిబంధనలపై ఆధార పడినప్పటికీ, కొన్ని సాధారణ ప్రమాణాలు ప్రతి ధర్మకర్తకు వర్తిస్తాయి. ముఖ్యంగా దేవస్థానం ఆస్తుల పరిరక్షణ, నిధుల పారదర్శక నిర్వహణ, పూజా విధుల పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యంగా నిలుస్తాయి. ఇవన్నీ "%ప్త్రవ ాాఅస్త్రతీఖ్రాతీఖసవంప్త్ర జప్త్రుతీఖ్రఎశ్రీవ ఖఅస



ఎఅఅఎబ =వశ్రీఅస్త్రఅశీబం ×అర్ఈబ్అశీఅం ఖఅస జుఅసశీఖఎవత్ం ాావ్‌%, 1987" వంటి చట్టాల ఆధారంగా నిర్వర్తించాల్సినవే.ధర్మకర్తలు రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి, సమాజ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించాలి. కొన్ని సందర్భాలలో ధర్మకర్తల అధిక జోక్యం వల్ల మతపరమైన సంప్రదాయాలలో అంతరాయం కలగడం, పరస్పర అభిమత రాహిత్యం ఏర్పడడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇది నిష్పాక్షికతకు విఘాతం కలిగించే ప్రమాదం. తమ చర్యలకు, నిర్ణయాలకు జవాబుదారీగా ఉండటం, అవసరమైనప్పుడు వివరణ ఇవ్వడం ముఖ్యం. భక్తులందరినీ సమానంగా చూడటం, ఎటువంటి వివక్ష చూపకుండా వ్యవహరించడం అవసరం. దేవస్థానం యొక్క ముఖ్యమైన విషయాలపై సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకోవడం ప్రధానాంశం. విధులు అలాగే బాధ్యతలు స్థానిక చట్టాలు మరియు దేవస్థానం యొక్క ప్రత్యేక నియమాల ప్రకారం మారవచ్చు. కొన్ని పెద్ద దేవస్థానాలలో ధర్మకర్తల మండలి ఉంటుంది, వారు ఈ బాధ్యతలను పంచుకుంటారు. ఒక అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. చిన్న దేవస్థానాలలో ఒకే ధర్మకర్త లేదా కొద్దిమంది ధర్మకర్తలు ఈ బాధ్యతలన్నింటినీ నిర్వర్తించవలసి ఉంటుంది.దేవస్థాన నిర్వహణలో ధర్మకర్తల పాత్ర పర్యవేక్షణకు పరిమితం కావాలి. నిత్యపూజా విధుల నిర్వహణ, ఆలయ ఉద్యోగుల నియామకం వంటి మతపరమైన అంశాల్లో వారికి శాస్త్రోక్త ఆచారాలను గౌరవించే దృక్పథం అవసరం. ఆలయ ప్రధాన పూజారులు, ఆగమ శాస్త్ర నిపుణులతో సలహా, సహకారం తీసుకొని ముందడుగు వేయాలి.ఇక భక్తుల సహకారంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ఆదాయ వ్యయాల సమాచారాన్ని ప్రజల ముందుంచే ప్రయత్నం చేయడం ద్వారా విశ్వసనీయత పెరుగుతుంది. ధర్మకర్తలు భక్తుల అభిప్రాయాలను వినడం, సమస్యలను పరిష్కరించడం ద్వారా ఆలయాన్ని ఒక సమిష్టి ఆధ్యాత్మిక కేంద్రముగా మార్చగలుగుతారు.ధర్మకర్తల పదవి అధికార లక్షణములతో పాటు పెద్ద బాధ్యతను కలిగి ఉంటుంది. ఇది సేవకు మార్గదర్శకం కావాలి. ధర్మకర్తలు తమ పాత్రను నిష్పక్షపాతంగా, నియమాల ప్రకారం, మతపరమైన సంప్రదాయాలను గౌరవిస్తూ నిర్వర్తించినప్పుడే దేవస్థానాలు నిజంగా "ధర్మస్థానాలు"గా నిలుస్తాయి. వారు మితిమీరిన జోక్యం కాకుండా, నియమిత పరిమితులలోనే పర్యవేక్షణ చేస్తే... ఆ దేవస్థానం భక్తుల విశ్వాసానికి అర్హత గలదు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల జర్నలిస్ట్ కాలమిస్ట్,**
**9440595494**

# బౌద్ధ స్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం?

### చారిత్రక పాషాయిగాం వద్ద ఆచరణకు నోచుకునేనా?

ఏప్రిల్ 18...ప్రపంచ వారసత్వ దినోత్సవ సందర్భంగా ధర్మపురి నియోజక వర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, రెండు దశాబ్దాల క్రితం ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాత వాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా



ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్ట మౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. ఇటీవలి కాలంలో బౌద్ధ స్తూపం స్థానంలో బుద్ధ విగ్రహం ఏర్పాటుకై తాజా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిర్ణయం గైకొన్నారు.వెల్గటూర్ మండలం కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉన్న పాషిగామ బౌద్ధ స్తూపం స్థానంలో సుమారు ఎకరం విస్తీర్ణంలో ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత మంత్రి వర్యులు కొప్పుల చారిత్రక ప్రాధాన్యత సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలాన్ని స్థానిక నాయకులు అధికారులతో కలిసి స్థల పరిశీలన జరిపారు. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దం కాలంనాటి ఈ బౌద్ధ స్తూపం స్థానంలో 30 అడుగుల బుద్ధ విగ్రహం తోపాటు 25 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతోపాటు ఇక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఇదివరకే సమీక్షించారు. ఈ మేరకు ఢిల్లీలో ఈ విగ్రహాల తయారీ పూర్తయినట్లు ఆయన ప్రకటించారు. కాగా ఇక్కడ లభ్యమైన అవశేషాలతో ఇక్కడే పురావస్తు మ్యూజియం ఏర్పాటు చేసి ధ్యాన మందిరం ఇతర బౌద్ధ ప్రాధాన్యత ఉన్న నిర్మాణాలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ధర్మపురి, గూడెం గుట్ట, కోటిలింగాల ప్రాంతాల మధ్యలో ఉన్న ఈ చారిత్రక ప్రాంతంలో అభివృద్ధి చర్యలు చేపడితే పర్యాటక హబ్ లాగా ఏర్పడుతుందని స్థానికులు కోరారు. సాధ్యాసాధ్యాలను బట్టి పూర్తిస్థాయిలో తగిన చర్యలు తీసుకుంటామని నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న సంతరించుకున్న బౌద్ధ స్తూపం ఉన్న స్థలంలో బుద్ధ విగ్రహం ఏర్పాటు, మ్యూజియం విషయంలో ప్రస్తుత ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని ఈ ప్రాంత ప్రాచీనత్వ ప్రాధాన్యతను భావి తరాల ప్రజలు మరిచి పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- రామ కిష్టయ్య సంగనభట్ల...**
**9440595494**

# కనుమరుగు అవుతున్న కట్టడాలు

**అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం** (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ



కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహ నుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీం నగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మ పురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరం లో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహ దారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది.-

**-రామ కిష్టయ్య సంగనభట్ల**
**9440595494**

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA
I.A. No. 721 of 2023
IN
O.S. No. 97 of 2020
Between:
M. B. Balram ...Plaintiff
And
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants
NOTICE
1. Mogulluru Guru Datta S/o M. Janardhan Chetty, aged 35 years, occ: Pvt Employee, R/o Flat No. 404, Sunrise Towers, Hare Krishna Nagar, 1st Cross Road, near Isckon Temple, Nellore.
...Respondent/Defendant No.40
Where as the Plaintiff filed the above suit against the Respondents/ Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.
(By the order of the Hon'ble Court)
Sd/-
K. Thirupathi Reddy M.A, LL.M
Advocate Mahbubnagar
Cell: 9989296453,9059767062

# ముందే వస్తానని.. దుమ్మా కొట్టిన విజయసాయి

- సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం
- మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపీ

**విజయవాడ, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ) :** వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతు న్నట్లు సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికా రులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబం ధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయ సాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు దుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు-ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై విరీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు- చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా-క్కై-్క-కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు- సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి..

## పోక్సో కేసుల్లో 20శాతం మంది మైనర్లే

**- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**



**విశాఖపట్టణం, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటున్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటున్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని అనిత సూచించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA
I.A. No. 721 of 2023
IN
O.S. No. 97 of 2020
Between:
M. B. Balram ...Plaintiff
And
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants
NOTICE
1. Vibrant Signature Realty India Pvt. Ltd. Rep by Minnakanti Prem Chand S/o M. Anjaneyulu, aged 50 years, R/o 2-37, East Peddi Vari Palem, Parchur, Prakasham Dist., A.P
...Respondent/Defendant No.29
Where as the Plaintiff filed the above suit against the Respondents/ Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.
(By the order of the Hon'ble Court)
Sd/-
K. Thirupathi Reddy M.A, LL.M
Advocate Mahbubnagar
Cell: 9989296453,9059767062

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

**- తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన**



**అమరావతి, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమాన యాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతో పాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటు-న్నట్లు- సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీ-జీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి.

# లిక్కర్ కేసు విచారణలో మిథున్ రెడ్డికి ఊరట

- లాయర్‌ను అనుమతించాలన్న వినతికి హైకోర్టు ఓకే

**అమరావతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** లిక్కర్ స్కాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది ఇదే కేసులో శుక్రవారం విచారణకు హాజరు కావాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే.. కానీ, ఒకరోజు ముందుగానే సిట్ విచారణకు వస్తానని విజయసాయిరెడ్డి సమాచారం ఇవ్వడం.. సిట్ అంగీకరించడం జరిగిపోయాయి.. అయితే విజయసాయి గురువారం సిట్ విచారణకు దుమ్మా కొట్టారు. మరోవైపు, ఏపీ హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట దక్కింది.. ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. లిక్కర్ స్కాంలో సిట్ విచారణకు న్యాయవాదిని అనుమతించింది.. అయితే, విచారణ సమయంలో స్టేట్‌మెంట్ రికార్డు చేయటంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది హైకోర్టు.. స్టేట్‌మెంట్ ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి లాయర్ కోరగా.. విజిబుల్ సీసీ కెమెరాలు ఉన్న చోట విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించింది.. కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి నేతల ఫిర్యాదుతో విచారణ మొదలు కావటం.. ఓ సిట్ ను విచారణకు నియమించటం.. గత పదినెలలుగా విచారణ సాగుతూనే ఉన్న విషయం విదితమే.. అయితే, కూటమి ప్రభుత్వానికి ఊహించని విధంగా మాజీ వైసీపీ కీలక నేత సాయిరెడ్డి మద్యం కేసులో కర్త, కర్మ, క్రియ మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ చేసిన లీక్స్ ఏపీ పాలిటిక్స్ లో ప్రకంపనలు సృష్టించాయి.. అంతేకాదు, మద్యం కేసులో విచారణకు వస్తే తనకు తెలిసిన సమాచారం మొత్తం సిట్ అధికారులకు ఇస్తానని గతంలోనే సాయిరెడ్డి ప్రకటించారు..

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA
I.A. No. 365 of 2023
IN
O.S. No. 97 of 2020
Between:
M. B. Balram ...Plaintiff
And
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants
NOTICE
1.Tadicherla Sujatha W/o Tadicherla Bhavan Kumar, R/o H. No. 5-16/2, Challavani Street, Kadiyam Town & Mandal, East Godavari Dist. Andhra Pradesh, 533126.
...Respondent/Defendant No.27
Where as the Plaintiff filed the above suit against the Respondents/Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.
(By the order of the Hon'ble Court)
Sd/-
K. Thirupathi Reddy M.A, LL.M
Advocate Mahbubnagar
Cell: 9989296453,9059767062

# గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత

- భూమనకు సవాల్ విసిరిన టిడిపి
- మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన
- భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు
- తోక ముడిచాంటూ భూమన ఎదురుదాడి

**తిరుపతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా వెరీహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, విరీడియాతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి విరీడియాతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాబై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్వీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాబై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు. మమ్మల్ని వెళ్ళకుండా అడుగుఅడగునా అడ్డుకున్నారు. నాకు ఫోన్ చేసి గోశాలకు రావాలని ఎమ్మెల్యేలు కోరారు, వస్తానని వారికీ చెప్పాను. నాకు సవాల్ విసిరిన పల్లా శ్రీనివాస్ రాకుండా తోకముడిచారని అన్నారు.గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీ వెరీహన్, ఆరణి శ్రీనివాసులతో పాటు బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు వెళ్లారు. అక్కడి నుంచే భూమన కరుణాకర్ రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని, క్షేత్రస్థాయికి రావాలని కోరారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని భూమనను కోరారు. గోశాలకు వస్తానని భూమన వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో గోశాల వద్ద భారీగా పోలీసులు వెరీహరించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA
I.A. No. 365 of 2023
IN
O.S. No. 97 of 2020
Between:
M. B. Balram ...Plaintiff
And
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants
NOTICE
1. Dara Baby Rani W/o Bhumaiah Dara, aged Major, occ: House Wife, R/o H. No. 9/114/A, Vijaya Balanikethan Road, near Animal Hospital, Tiruvuru, Krishna Dist., A.P 521235.
...Respondent/Defendant No.25
Where as the Plaintiff filed the above suit against the Respondents/ Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.
(By the order of the Hon'ble Court)
Sd/-
K. Thirupathi Reddy M.A, LL.M
Advocate Mahbubnagar
Cell: 9989296453,9059767062

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

**- మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని**

**అమరావతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర వెరీడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

# తిరుమల పవిత్రతకు అపచారం చేసిన వైకాపా

- ఆనాటి ఘటనలు మరువక ముందే గోశాల వ్యవహారం
- వైకాపా నేతల తీరుపై మండిపడ్డ ఆనం

**నెల్లూరు,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేసేందుకు వైకాపా నాయకులు కంకణం కట్టుకున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. గతంలో చేసిన పాపం ఇంకా వారిని వెన్నాడుతోంటే..గోశాల వ్యవహారంతో తప్పిదం కప్పిపుచ్చుకోవాలన్న నాటకాలకు తెరతీసారని మండిపడ్డారు. నెల్లూరులో నిర్వహించిన మిడియా సమావేశంలో మాట్లాడిన ఆనం.. వైకాపా నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తితిదే పాలకవర్గాన్ని అవమానిస్తూ దూషించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడం మానేసి బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. తిరుమల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తిరుమల బ్రహ్మోత్సవాల సమయంలో ఒక రకంగా.. ముక్కోటి ఏకాదశి సమయంలో మరో విధంగా, ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామివారి కల్యాణం సందర్భంగా.. ఇలా ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని లేవనెత్తి అనవసర విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు గోశాలపై పడ్డారు. ఇదంతా చూస్తుంటే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై నిందలు మోపడమే పనిగా పెట్టు-కున్నారని అర్థమవుతోంది. బుధవారం సీపీఐ జాతీయ నాయకులు నారాయణ గోశాలకు వెళ్లారు. అక్కడ ఎలాంటి సమస్యలు లేవు, అంతా సజావుగా ఉందని చెప్పారు. వైకాపా నాయకులు మాత్రం సవాళ్లు చేస్తున్నారు.గోశాలలో కొన్నిసార్లు గోశాలలో సహజ మరణాలుంటాయి. వాటిని కూడా పాలకమండలి, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి తితిదే ఛైర్మన్‌గా చేశారు. తితిదేను దోచేశారు. ఆలయం నిధులను సీసీ రోడ్ల పేరుతో దోచేశారు. దేవస్థానాన్ని అడ్డుగా పెట్టు-కొని రూ. వందల కోట్లు దోచేశారు. కూటమి ప్రభుత్వాన్ని తప్పుపట్టే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారు. లేదంటే సవాళ్లు విసురుతున్నారు. కరుణాకర్ రెడ్డికి విజ్ఞత లేదు. మీ పునాదులు కదిలిపోయాయి. మీగురించి ఆలోచించే వారు లేరు. ఆచారాలు, తితిదే విధానాల పట్ల తప్పుడు ఆలోచనలు మంచిది కాదు' అని ఆనం హెచ్చరించారు.

## అరటి రైతులను ఆదుకోండి

**- దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎంపి మిథున్ పర్యటన**

**కడప, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** కడప జిల్లా లింగాల మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంటలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎకరాకు 14 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తోందని, ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చవుతోందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.14,000 నేలకొరిగిన అరటి చెట్లు తొలగించడానికి అయ్యే కూలీలకు కూడా సరిపోద న్నారు. అరటి రైతులను ప్రభుత్వం అని విధాలుగా ఆదుకోవాలని అవినాష్ రెడ్డి కోరారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు- బీమా ఇవ్వాలి. అకాల వర్షాలకు 750 ఎకరాల లో అరటి పంటకు తీవ్ర నష్టం జరిగింది. గత మూడు వారాలలో 2150 ఎకరాలలో అరటి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం ఎకరాకు రూ.14 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తోంది. ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చవుతోంది. ప్రభుత్వం ఇచ్చే రూ.14000 నేలకొరిగిన అరటి చెట్లు తొలగించ డానికి అయ్యే కూలీలకు కూడా సరిపోదు. పంట నష్టం అంచనా లోపు భూయిష్టంగా ఉందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఏపీ ప్రభుత్వం ఆర్డినెన్స్

- సిఎస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ

**అమరావతి, ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోపైపు ఆంధప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: JADCHERLA
I.A. No. 721 of 2023
IN
O.S. No. 97 of 2020
Between:
M. B. Balram ...Plaintiff
And
M.B. Venkata Swamy & others ...Respondents/Defendants
NOTICE
1.Pathakamuri Kranthi Kumar S/o Samba Siva Rao, aged 37 years occ: Pvt Employee, R/o H. No. 3-61, Paladugu, Guntur Dist.
...Respondent/Defendant No.37
Where as the Plaintiff filed the above suit against the Respondents/Defendants for Partition and Separate possession of the Suit Schedule Property, and the same is posted to 30-04-2025 for your appearance. Hence you are requested to appear before this Hon'ble Court on 30-04-2025 at 10.30 A.M, either in your person or through your Advocate, otherwise the matter will be decided in your absence.
(By the order of the Hon'ble Court)
Sd/-
K. Thirupathi Reddy M.A, LL.M
Advocate Mahbubnagar
Cell: 9989296453,9059767062

## ప్రొద్దుటూరులో భారీగా నగలు స్వాధీనం

**18 కిలోల ఆభరణాలను పట్టుకున్న పోలీసులు**

**కడప,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో భారీగా బంగారం పట్టుబడింది. ప్రొద్దుటూరు ఆభరణాల తయారీకి, బంగారం క్రయవిక్రయాలకు ప్రతీతి. అయితే 18 కిలోల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆభరణాల విలువ దాదాపు రూ.15 కోట్లకుపైగా ఉంటుందని పోలీసుల అంచనా.గురువారం ప్రొద్దుటూరులోని రామేశ్వరం బైపాస్ రోడ్డులో పోలీసులు.. వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కారులో పలు సూట్ కేసుల్లో భారీగా బంగారాన్ని తరలిస్తున్నట్లు వారు గుర్తించారు. ఆ క్రమంలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతో పాటు వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత వారిని పోలీసులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా కారులో బంగారాన్ని లెక్కించగా.. 18 కేజీల ఉన్నట్లు లెక్క తేలింది. దీని విలువ రూ. 15 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ బంగారం హైదరాబాద్‌లోని ఓ నగల దుకాణానికి చెందినదని వారు పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ బంగారానికి సంబంధించిన రసీదుల గురించి వారు ఆరా తీస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు తెలియ జేశారు. ఈ నేపథ్యంలో బంగారం నగల దుకాణం వారితో పోలీసులు మాట్లాడుతూన్నారు. బిల్లు ఉన్నాయా? లేదా అంటూ బంగారం దుకాణం యజమానులను ప్రశ్నిస్తున్నారు. ఆదాయపన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటి విలువను లెక్కించారు. అవన్నీ హైదరాబాద్‌లోని ఓ బంగారం దుకాణానికి చెందినవిగా గుర్తించారు.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

**- భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు**

**తిరుపతి,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ):** ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు- తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు.అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు.

# భూభారతి ఆర్ఓ ఆర్ చట్టం పై రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**రైతులతో ముఖాముఖి**
**కలెక్టర్ జితేష్ వి.పాటిల్**





**ఆళ్లపల్లి ఏప్రిల్ 17 నినాదం న్యూస్ :** భూభారతి కొత్త ఆర్ఓ ఆర్ చట్టంపై మండల అధికారులు, రైతులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. గురువారం మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ పర్యటించి తొలుత తాసిల్దార్ కార్యాలయంను సందర్శించిన తదనంతరం రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి హక్కుల భద్రత భూ సమస్యలు సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి కొత్త ఆర్ఓ ఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సరకాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారు అని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ )ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, ఐదు లక్షలు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారి భూ సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆ రోజు నుండి సంవత్సరకాలంలో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కారం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఐకుండి చేసే రిజిస్ట్రేషన్లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతిలో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను సరిగ్గా మెయింటెన్ చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డులను నూతన ఆ పైలను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరుస్తామన్నారు. ఇప్పటి అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అక్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్‌కు అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మారుమూల గిరిజన ప్రాంతమైన ఆళ్లపల్లి మండల సమస్యలపై మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, గౌరవయిన సుబ్బారావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మద్దెల వెంకటేశ్వర్లు పామాయిల్, మొనగ సాగు తోటని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసి రైతుకు పలు సలహా సూచనలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ సీతారామరాజు, వ్యవసాయ శాఖ ఏవో అనిల్ కుమార్, ఏఈఓ విజయ్ వంశి, ఆర్ ఐ రామయ్య, బుల్లిబాబు, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, ఎంఈఓ శాంతారావు, పంచాయతీ కార్యదర్శి శిరీష పాల్గొన్నారు.

## నూతన ఎస్సై సోమేశ్వరరావుకు సిపిఐ పార్టీ తరపున చిరు సత్కారం



**ఆళ్లపల్లి ఏప్రిల్ 17 నినాదం న్యూస్ :** ఆళ్లపల్లిపల్లి పోలీస్ ఠాణా నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన సోమేశ్వరరావు మర్యాదపూర్వకంగా మండల సిపిఐ పార్టీ సమితి తరపున జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య ఆధ్వర్యంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రత శాంతి స్థాపనలో విజయవంతంగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొగ్గెల లక్ష్మి, సహాయ కార్యదర్శి కొమరం హనుమంతరావు, మండల నాయకులు ఎస్కే రహీం, దీకొండ మల్లేష్, కుంట సహదేవ్, మల్లిపెద్ది లాజర్, పరమ ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, ఏప్రిల్17( నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తురక రవి- శృతి దంపతుల కుమారుడు చి. జస్వంత్ నరసింహ కు పుట్టు వెంట్రుకలు తీసి, అన్నప్రాసన మరియు కూతురు చి. సాత్విక శ్రీకు చెవులు కుట్టించుట వేడుకలు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఇష్టా గోష్టి కార్యక్రమంలో అభిమానులనుద్దేశించి మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఏనాడూ చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కొరకు అనేక విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిందని, తాత్కాలిక ప్రయోజనాలకు కాకుండా శాశ్వతంగా నిలిచిపోయేటట్లుగా భూభారతి, బిసి కులాల రిజర్వేషన్ల గణన, ఎస్సీ వర్గీకరణ లాంటి కార్యక్రమాలు తోపాటు రేషన్ కార్డులపై పేదలకు ఉచితంగా సన్న బియ్యం, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్రామాలలోని ప్రతి ఇంటికి దాదాపు ఉచిత కరెంటు, పేదవాడి ఇంటి నిర్మాణం కోసం ఉచితంగా ఐదు లక్షల రూపాయలు, గ్యాస్ సబ్సిడీ ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏ లక్ష్యం కోసం అయితే పని చేసిందో, అదే కాంగ్రెస్ బ్రాండ్ ను, పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని, ప్రతిపక్షాలు చేసే అనవసరమైన రాద్ధాం తాలను, విమర్శలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని, పేదల పక్షాన ఎప్పటికీ నిలిచే కాంగ్రెస్ పార్టీని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్,మేకపోతుల మహేష్, చల్ల మల్లయ్య, బండి లక్ష్మినర్సు,బోడేపూడి రాజా,తమ్మిశెట్టి రవి,తురక నవీన్, చల్ల రామక్రిష్ణ, చిలమర్తి ఉపేందర్,తురక నాగేంద్రబాబు,మంజల చిరంజీవి,చల్ల రాంబాబు, నరేష్ మరియు బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా “ఆరోహన్” టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, ఏప్రిల్17( నినాదం న్యూస్ ):** ఈ నెల 25వ తేదీన స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్ ఆరోహన్-2025 కు సంబంధించిన పోస్టర్ మరియు థీమ్ సాంగ్ను గురువారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని పేర్కొన్నారు.కల్చరల్ తో పాటుగా టెక్నికల్ ఈవెంట్లు ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. డ్యాన్స్, సాంగ్స్, స్కిట్స్, ఫ్లాష్ మాబ్లతో పాటు ట్రేజర్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, మీమ్ కంటెస్ట్ మరియు షార్ట్ ఫిల్మ్ లలో పోటీలను నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో నిర్వహించబోతున్న ఫెస్ట్కు ఆరోహన్ అనే టైటిల్ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. పేరుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్ స్వాగత కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకుల కోలహలం మధ్య నృత్యాలతో ఆహ్వారం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## అక్రమ వడ్డీ వ్యాపారాలపై పోలీసుల దాడులు

- పలు ప్రామిసరీ నోట్లు, సెల్ డీడీలు లభ్యం
- నగదు స్వాధీనం




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వడ్డీ వ్యాపారులపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు గురువారం ఉదయం జిల్లా కేంద్రంతో పాటు ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్నీ చోట్ల అధిక వడ్డీలు వసూలు చేస్తు ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడులు నిర్వహించారు. ఉదయం 7 గంటల ప్రాంతంలో నగరంలోని పలు స్టేషన్ ల పరిధిలోని వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న పలువురు ఇండ్లలో సోదాలు నిర్వహించారు. నిజామాబాద్ ఎసిపీ రాజా వేంకట్ రెడ్డి అధ్వర్యంలో నగరంలోని సిఐలు, ఎస్ఐలు, ఎఆర్ సిబ్బందితో కలిసి రెండు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో వ్యాపారుల ఇండ్లలో, కార్యాలయలో తనిఖీలు నిర్వహించారు. పలువురు ఇండ్లలో డాక్యూమెంట్ లు, రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధినం చేసుకున్నారు. సామాన్య పేద కుటుంబాలకు చెందిన వారి అవసరాలను ఆసరాగా చేసుకొని ఫైనాన్స్ పేరుతో వారి వద్ద నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ వీరిని ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురిచేస్తున్న అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ వడ్డీ వ్యాపారుల వద్ద నుంచి లభ్యమైన ఫైనాన్షియల్ నోట్స్ నిజామాబాద్ లో 27, ఆర్మూర్ లో 4, ప్రామిసరి నోట్స్ నిజామాబాద్ లో 543, ఆర్మూర్ లో 610, బోధన్ లో 282, సెల్ డీడీలు నిజామాబాద్ లో 21, ఆర్మూర్‌లో 22, వెహికిల్స్ నిజామాబాద్ 1, ఆర్మూర్ లో 2, బాండ్ పేపర్స్ ఆర్మూర్‌లో 5, బోధన్‌లో 25, నగదు 53.9 లక్షలు, ఆర్మూర్‌లో 20,7660, బోధన్‌లో 12, 25,000 స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిఎంఇ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జనరల్ ఆసుపత్రిని డిఎంఇ ప్రో. డాక్టర్ నరేంద్ర కుమార్ సంధర్శించారు. జిజిహెచ్ లో గురువారం ఉదయం డిఎంఇతో పాటు టిజిఎంఎస్ఐడిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ ల అధ్వర్యంలోని టీం సంధర్శించారు. డిసెంబర్ లో జిల్లా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోధర రాజనర్సింహ పర్యటన సందర్భంగా మరమ్మత్తుల అంశంపై పరిశీలన చేయాలని అదేశించారు. 750 పడకల ఆసుపత్రిలో మరమ్మత్తుల కోసం రూ.3 కోట్ల నిధుల వరకు విడుదలయినట్టు తెలిసింది. అందులో బాగంగా డిఎంఇతో పాటు చీఫ్ ఇంజనీర్ లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించుటకు పర్యటించారు. డిఎంఇ అధికారులతో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో పాటు ప్రిన్సిపాల్ శివ కుమార్, వైద్యులు నాగమోహన్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు, అధికారులు ఉన్నారు.


## మానసిక వికలాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాల, అందుల ప్రత్యేక పాఠశాలల పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల , అంధుల ప్రత్యేక పాఠశాలలకు సామాజిక న్యాయ ,సాధికారత మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూరుస్తుందని. వారి సహకారంతో 275 మంది దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా అంధుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక రంగంలో ఆటల పోటీల్లో, సైన్స్ ప్రదర్శనలో మంచి ప్రతిభ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అంధుల పాఠశాల గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల పిల్లలు, తల్లిదండ్రులు అంధుల పాఠశాల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## హీమోఫిలియా జన్యుపర రక్తస్రావ రుగ్మత

**- మాస్ మీడియా అధికారి సుబ్రహ్మణ్యం**




**ఖమ్మం, ఏప్రిల్17( నినాదం న్యూస్ ):** యూ.పి.హెచ్.సి. మామిళ్లగూడెంలో ఏర్పాటు చేసిన ప్రపంచ హీమోఫిలియా దినం సందర్భంగా సుబ్రహ్మణ్యం, మాస్ మీడియా అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఏప్రిల్ 17 నాడు ప్రపంచ హీమోఫీలియా దినంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో పాటు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. హీమోఫిలియా అనేది వంశపారంపర్య జన్యు రక్తస్రావ రుగ్మత.ఇది రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. గాయం అయినప్పుడు, హిమోఫిలియా లేని వారితో పోల్చితే హీమోఫిలియాఉన్నవ్యక్తులు ఎక్కువగా రక్తస్రావం అవుతుంటారు.ఈ వ్యాధి పురుషులతో పాటు స్త్రీలకు కూడా రావచ్చు.దెబ్బతాకినప్పుడు రక్తం నెమ్మదిగా గడ్డకట్టడం గుర్తిస్తే, డాక్టర్ ని సంప్రదించి చికిత్స తీసుకోవాలి.ప్రపంచ హీమోఫిలియా దినోత్సవాన్ని 1989లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హీమోఫిలియా స్థాపకుడు ఫ్రాంక్ ష్నాబెల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 17న ప్రతి సంవత్సరం ప్రపంచమంతటా జరుపుతున్నారు.

మొదట్లో ఈ రుగ్మతను ‘అబుల్మాసిస్’ అని పిలిచేవారు. అప్పట్లో ఈ వ్యాధిని ఐరోపా రాజ కుటుంబాలలోని పురుషులలో గుర్తించారు. 1803లో ఫిలడెల్ఫియాకు చెందిన డాక్టర్ జాన్ కాన్రాడ్ ఒట్టో ఈ రకమైన రుగ్మత కలిగిన వారిని గుర్తించి వారిని ‘బ్లీడర్స్’అని నామకరణం చేసి, అధ్యయనం చేయడం ప్రారంభించాడు. హీమోఫిలియా జన్యుపరమైన రుగ్మతను హీమోఫిలియా ఏ, బి,సి,గా 3 రకాలుగా వర్గీకరించారు. హిమోఫిలియా తల్లిదండ్రుల ద్వారా పిల్లలకు సంభవిస్తుంది. హీమోఫిలియా రుగ్మతతో బాధపడుతున్న రోగులకు రక్తంలో ప్రోటీన్ ఉండదు. దీనిని గడ్డకట్టే కారకం అని కూడా అంటారు.

ఈ ప్రొటీన్ ప్లేట్లెట్స్తో కలిసి గాయపడిన ప్రదేశంలో రక్తస్రావం ఆపడానికి పనిచేస్తుంది. గాయం తర్వాత వ్యక్తికి ఎక్కువ కాలం రక్తస్రావం అవుతుంది మరియు అంతర్గత రక్తస్రావానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. రక్తస్రావం ఎక్కువగా ఉంటే అది ప్రాణాంతకం కావచ్చు.అందువల్ల, ప్రపంచ హీమోఫిలియా దినోత్సవం సందర్భంగా రక్తస్రావం - రుగ్మతల గురించి హిమోఫిలిక్ పేషంట్లకు, ప్రజలకు అవగాహన కల్పిస్తు రోగులకు సరైన చికిత్స మరియు సంరక్షణను అందించడానికి అవగాహన కల్పిస్తున్నామని సుబ్రహ్మణ్యం, జిల్లా మాస్ మీడియా అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. కృష్ణ చైతన్య, హెల్త్ ఎడుకేటర్ అన్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.లు, ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు. మీటింగ్ అనంతరం ‘ హిమోఫీలియా ర్యాలీ ‘ ని నిర్వహించారు.

## విశ్రాంత ఉద్యోగులు సమాజసేవలో భాగస్వాములు కావాలి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** కేంద్ర, రాష్ట్ర శాఖలలో పని చేసి పదవి విరమణ పొందిన సీనియర్ సిటిజన్స్ అందరు వారి అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నగరంలోని సుభాష్ నగర్ లోని తెలంగాణ ఆల్ పెన్సనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ వారి నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు గుర్నాల సరోజినమ్మ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వారు చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, ఇతర సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కొరకు యోగ కేంద్రం, లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు సమాకూర్చేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం భవనం ఉపయోగనికి ధన్ పాల్ లక్ష్మి, భాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా వంద కుర్చీలు అందచేశారు. ఈ సందర్బంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరరీ దశరథ్, మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధుల శాఖ జిల్లా అధికారిణి రసూల్ భీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్ పెన్స్ నర్స్ అసోసి యేషన్ సభ్యులు కృష్ణామూర్తి పాల్గొన్నారు.

## రాజతోత్సవ బహిరంగ సభ వాల్‌పోస్టర్ రిలీజ్

- చేవెళ్ల నుంచి భారీ ఎత్తున పాల్గొనాలి
- డీసీఎంఎస్ చైర్మన్ పట్ల కృష్ణారెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** రాజాతోత్సవ సభకు చేవెళ్లనుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నాలి అని డిసిఎం ఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి అన్నారు.చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రం లోని డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణరెడ్డి కార్యాలయంలో ఈ నెల 27నా జరిగే బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను బిఎస్ పార్టీ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి 25వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. వరంగల్ జిల్లా రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రతి ఒక్కరు చేవెళ్ల నుంచి వేలాదిగా తరలి రావాలీన్నారు.ఈ కార్యక్రమంలో మంగలి బాలరాజ్, దేశమళ్ళ ఆంజనేయులు, పెద్దోళ్ల ప్రభాకర్,ప్రభాకర్ రెడ్డి, నరహరి రెడ్డి, జంగారెడ్డి, శ్రీధర్ రెడ్డి, తోట శేఖర్, శేరి రాజు, అబ్దుల్ గాని, మాణిక్యం, నర్సిములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

**అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ**




**ఖమ్మం, ఏప్రిల్17( నినాదం న్యూస్ ):** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం ఇంచార్జ్ కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు.పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరపున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు.

భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఎంపిడివో ఎర్రయ్య, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నినాదం



## మాజీ సింగిల్ విండో చైర్మన్‌కు నివాళులర్పించిన మాజీ మంత్రి



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) : మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, రేవల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రఘురామారావు కు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాళులర్పించారు. గురు వారం రఘు రామారావు దశదిన కర్మ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కేశంపేటలోని వారి స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రఘు రామరావు లేని లోటు ఈ ప్రాంత ప్రజలకు, పార్టీకి తీర్చలేనిదని, వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలిగించాలని కోరారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, అండగా తానుంటానని భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్, తిరుపతయ్య, బాలరాజు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయుటకై వాల్ రైటింగ్



నర్సంపేట, ఏప్రిల్ 16 (నినాదం న్యూస్): ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ విజయవంతానికి నర్సంపేట పట్టణంలో గురువారం వాల్ రైటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టను న్నారు , మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్, ప్రచారం ముమ్మరంగా నిర్వహించి పట్టణం నుండి అత్యధికంగా తరలిస్తామని వెంకట్ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, బీఆర్టీ యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, మండల శ్రీనివాస్ ,పట్టణ కమిటీ బాధ్యులు అప్పాల సుదర్శన్, రావుల సతీష్, రాయరాకుల సారంగపాణి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణు చాంద్, ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్, ప్రచార కార్యదర్శి బీరం అనంత రెడ్డి, నల్ల రవీందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డీజే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి

**-శుభకార్యాలు, మతపరమైన ఊరేగింపుల్లో డీజే నిషేధం**

**-డీజే యజమానులకు అవగాహన కల్పించిన ఎస్పీ రావుల గిరిధర్**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) : డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పాలని, శుభకార్యాలు, మతపరమైన ఊరేగింపులో డీజే నిషేధమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో ని అన్ని మండలాల డీజే యజ మానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక శబ్ద తీవ్రత గల డిజె సౌండ్ సిస్టమ్ ను పెళ్ళిళ్ళు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సాంప్రదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్దంగా జరగాల్సిన పెళ్ళిళ్ళు, శుభ కార్యాల్లో కూడా డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయని చెప్పారు. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే బి.ఎన్.ఎస్ 223, 280, 292, 293, 324, బి ఎన్ ఎస్ ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేదిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణ, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, ఎలక్ట్రానిక్ సౌండ్ సిస్టమ్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## మోడీ, అమిత్‌షాలకు ప్రజలే బుద్ధి చెబుతారు

**-ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) : కేంద్ర బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులను కేసుల పేరుతో బెదిరించాలనుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశీ లారెడ్డి అన్నారు. గురువారం గోపాల్ పేట మండల కేంద్రంలో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను కక్షపూరితంగా చార్జ్ షీట్లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేసి అనంతరం వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు నాగ శేషు, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు, నాయకులు ప్రవీణ్ కుమార్, కేతేపల్లి వెంకటయ్య, కొంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో కాంగ్రెస్ ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీనా

మంగపేట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) : బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మీకు ఏం సంబంధం, మీరు భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ, ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీనా అని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎంఎల్ఏ పొదెం వీరయ్యను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ప్రశ్నించారు. గురువారం స్థానిక విలేకరులతో మైల జయ రాంరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఏ పొదెం వీరయ్య మంగపేట మండలంలో పరామర్శలు చేసేటప్పుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఉన్న తనకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మీకు ఏంటి సంబంధమని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీకు కనపడలేదా అని ప్రశ్నించారు. పరామర్శ చేయడం తప్పు కాదు కానీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదని అన్నారు. సీనియర్ నాయకుడిని అని చెప్పుకోవడం కాదు వీరన్న ములుగు నియోజకవర్గం నుండి శాసన సభ్యురాలిగా పోటీ చేసిన సీతక్కను ఓడగొట్టేందుకు శత విధాలా ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నాయకులతో మీరు కలిసి వెళ్లడం పొదెం వీరయ్య విజ్ఞతకే తెలియాలన్నారు. మీతో పాటుగా ప్రయాణం చేసిన మంగపేట మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ గుమ్మడి సోమయ్య, పూజారి సురేందర్ బాబు, తుమ్మల ముఖర్జీ, చింతా పరమాత్మ, నాసిరెడ్డి నాగిరెడ్డి లాంటి నాయకులు మీకు గుర్తుకు రాలేదా, అస్సలు ఇక్కడ వున్నా బీఆర్ఎస్ నాయకులు ఏ పార్టీకి చెందిన వాళ్ళో తెలపాలని, భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ, ములుగులో బీఆర్ఎస్ పార్టీ నా అని విమర్శించారు.

# భూ భారతి చట్టం రైతుల పాలిట వరం

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**



భూపాలపల్లి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): భూ భారతి చట్టం రైతుల పాలిట వరమని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఘనపురం మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అవగాహన సదస్సు ప్రారంభానికి ముందు భూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతుల భూములకు పట్టాలు, భూమి హక్కులు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చట్టాన్ని తెస్తామని తెలిపిన విధంగా వివిధ రాష్ట్రాల్లో అధ్యయం చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు స్పష్టం చేశారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చినట్లు ఆయన వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 4 జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిందని, మే మాసం నుండి మన జిల్లాలో కూడా ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకుంటామని అన్నారు. సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని చట్టంలో జత చేసేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని అన్నారు. ధరణి పోర్టల్ వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులకు పంట రుణాలు రాక అమ్మకానికి అవకాశం లేక ఎంతో వేదన అనుభవించారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి, జన్కో ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసిత ప్రజలు పరిహారం రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దరణిలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని అందుకే ధరణిని స్వస్తి చెప్పి కర్షకులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 12 నెలలు సుదీర్ఘంగా చర్చించి పటిష్టమైనటువంటి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టం ద్వారా వచ్చిన హక్కులు వంద సంవత్సరాలు అయినా ఎవరూ మార్చడానికి ఆవకాశం లేకుండా పటిష్టంగా తయారు చేసినట్లు ఆయన వివరించారు. భూపాలపల్లి జిల్లాలో 10,900 ఎకరాలకు పట్టాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఈ చట్టం ద్వారా వారందరి సమస్య తీరుతుందని ఆయన తెలిపారు. ధరణి ద్వారా దళారులు భూములను అన్యాక్రాంతం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే దరణిని బంగాళాఖాతంలో కలిపి రైతులకు అనుకూలమైనటువంటి చట్టాన్ని తీసుకొస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ప్రకటించిన ప్రకారం నూతన చట్టాన్ని తెచ్చినట్లు ఆయన తెలిపారు. రైతులకు అండదండలు ఉండే విధంగా అవినీతి రహిత చట్టాన్ని తీసుకొచ్చామని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలిచ్చి బ్యాంకు రుణాలు, భూ హక్కులు కల్పిస్తామని స్పష్టంచేశారు. 12 సంవత్సరాలు రికార్డుల ఆధారంగా చుట్టుపక్క రైతులను విచారించి పట్టా రైతు బీమా కల్పిస్తామని చెప్పారు. దళారీలకు, పైరవీకారులకు అవకాశం లేకుండా ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ నూతన చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. మనందరం రైతు బిడ్డలమని రైతు కుటుంబాలనుంచి వచ్చిన వాళ్ళమేనని, రైతే దేశానికి వెన్ను ముఖ అని మనందరం రైతులకి అండగా నిలిచి వాళ్లకు న్యాయం చేద్దామని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ భూ భారతి చట్టంపై మాట్లాడుతూ.. భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ మాత చట్టం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించినట్లు తెలిపారు. భూమాత చట్టం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు ఈ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు. అట్టి దీర్ఘకాలిక సమస్యలను సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించాల్సి ఉన్నందున పరిష్కరించలేకపోయామని భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందని, ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా అయితే ఆధార్ కార్డు ఉందో భూములకు ప్రభుత్వం భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కూడా ఈ చట్టం ద్వారా అందించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని ఆయన సూచించారు. ఈ చట్టం ద్వారా జరుచేయనున్న పాసు బుక్కులో భూ మ్యాపి కూడా ఉంటుందని తెలిపారు. ఈ యొక్క అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, సింగిల్ రెండో చైర్మన్లు కుమార్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతుకు ఎలాంటి ఆపద రానివ్వం

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) పజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఆపద రానివ్వమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్నరకం వడ్లకు క్వింటాల్ కు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలి, గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు. ప్రజల సంక్షేమం, రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జన్న యాదవ్, మహిళా సంఘ అధ్యక్షురాలు మన్నెమ్మ, లోకేశ్వర్ రెడ్డి, బాలేశ్వర్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల మధ్యకు మాజీ సీఎం కెసిఆర్

- కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధం
- రజతోత్సవ సభను విజయవంతం చేయండి
- మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్,వోడితల సతీష్‌కుమార్



ఎల్క తుర్తి, ఏప్రిల్ 18(నినాదం న్యూస్): లిఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన కొప్పుల ఈశ్వర్ సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాము పార్కింగ్ మరియు తాత్కాలిక అంబులెన్స్ సౌకర్యం 20 పడకల హాస్పిటల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు 33 జిల్లాల ప్రజలు స్వచ్ఛందంగా సభకు వస్తాం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వంచిస్తుంది మళ్ళీ మాకు కేసీఆర్ పాలన కావాలి కేసిఆర్ ప్రభుత్వమే రావాలి బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే మాకు న్యాయం జరుగుతది అని ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభ కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు 10 లక్షల వాటర్ బాటిల్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ తంగేడ నగేష్ కడారి రాజు గొల్లే మహేందర్ సూరంపల్లి పరశురాం గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ ఈర కమలాకర్ కుర్ర సాంబమూర్తి గౌడ్ మదన్ మోహన్ రావు వేముల శ్రీనివాస్ దుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ రాజేశ్వరరావు శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ కోరే రాజ్ కుమార్ ఉట్కూరి కార్తీక్ సుర సాంబరాజు డెంగు రమేష్ తక్కలపల్లి వినయ్ రావు ఎర్రబెల్లి దిలీప్ రావు బొంకురి కార్తీక్ భగవాన్ అనిల్ మురళి తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర





- వర్షాలకు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలన
- సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులకు నిరసనగా బైక్ ర్యాలీ

భూపాలపల్లి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్): మంగళ వారం సాయంత్రం కురిసిన అకాల వర్షం( వడగళ్ల వాన) వలన భూపాలపల్లి నియోజక వర్గంలో పలు మండలాల్లో పంటలు దెబ్బతిన్న విషయం బాధితుల విన్నపం మేరకు గురువారం శాయంపేట మండలంలోని కోల మల్లయ్య , గాజె చిరంజీవి లకు చెందిన అరటి తోటలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గౌరవ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ బుధవారం రోజున ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావులకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను ఇచ్చాను అన్నారు. కావునా రైతులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. ఇట్టి విషయమును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు రుణ మాఫీ చేసిందని, నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిందని చెప్పారు. అనంతరం శ్యాయంపేట మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్ వి కే కే ఫంక్షన్ హాల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసనగా బైక్ ర్యాలీ, నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఎమ్మెల్యే జీఎస్సార్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ మోదీకి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణంలో గుట్టుగా వ్యభిచారం

నర్సంపేట, ఏప్రిల్ 16(నినాదం): నర్సంపేట పట్టణ పరిధిలో మాదన్నపేట రోడ్డులో గురువారం టాస్క్ ఫోర్స్ పోలీస్ ఆధ్వర్యంలో వ్యభిచార గృహం పై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు సెక్స్ వర్కర్లను, ముగ్గురు విట్టలను,1000 కండోమ్ ప్యాకెట్స్, హెచ్ఐవి కిట్స్ ఐదు సెల్ ఫోన్లు,2000 నగదును టాస్క్ పోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిని నర్సంపేట పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది . ఈ దాడుల్లో టాస్ఫోర్స్ పోలీసులు, ఎస్సై అరుణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**- గులాబీ సైన్యం దండులా కదలాలి..**

**-మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**



డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 17(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ సారధ్యనే కోరుకుంటున్నారని డోర్నకల్ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో 27వ తారీఖున వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కోసం నిర్వహించిన సన్నాక సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని మాట్లాడారు... అబద్ధపు నెరవేరని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదన్నారు... హామీలే తప్ప అమలుకు నోచుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ సంవత్సరకాలం పాలనలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం 14 సంవత్సరాల సుదీర్ఘకాలం పోరాటం తర్వాత రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని,ధన్యగార రాష్ట్రంగా మార్చిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు... 27న వరంగల్ లో జరిగే సభకు డోర్నకల్ నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,కుడితి మహేందర్ రెడ్డి,జరుపుల కాలు నాయక్,రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు నాయక్ పాల్గొన్నారు...

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఏప్రిల్ 17(నినాదం): అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, ఆ వృత్తిలో ఉన్న గౌరవం అంకిత భావం మరే వృత్తిలో లేదని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల విద్యాధికారిగా పని చేసిన ములుగుపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం పాశం సంజీవ రెడ్డి రజిత దేవి పదవీ విరమణ సన్మాన సభ బుధవారం రాత్రి గోపాల్ పూర్ ఆదర్శ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ పదవీ విరమణ సన్మాన సభలో ఎమ్మెల్సీతో పాటు పిఆర్టీయు సంఘ ప్రతినిధులు పాల్గొని సంజీవ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 36 ఏళ్లు వివిధ పాఠశాలల్లో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను భావి బారత పౌరులుగా తీర్చిదిద్దిన పాశం సంజీవరెడ్డి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ను స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ టీచర్ గా రాణించారని మండల విద్యాధికారిగా ఆయా పాఠశాలల్లో గుణాత్మక విద్య అందేలా కృషి చేసి విద్యా రంగంలో మండలాన్ని ముందంజలో నిలిపారని అన్నారు. పీఆర్టీయూ హన్మకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మండల తిరుపతి రెడ్డి, పలిత శ్రీహరి, మల్హర్ మండల ఎంఈవో లక్ష్మణ్ బాబు, పింగిలి విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు వివాహ ఆహ్వానపత్రిక అందజేత



**నాచారం ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహానికి రావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని బంజారాహిల్స్ నంది నగర్ లోని నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

## ప్రొఫెసర్ శ్రీనివాస్‌కు సన్మానం



**నాచారం ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్‌ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోరా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అకాడమీలో వైస్‌ఛాన్సలర్‌గా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. శాతవాహన, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గాను బాధ్యతలు నిర్వర్తించారు. వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

- వాటర్‌ప్లాంట్ వితరణ చేసిన స్యాన్‌ఫ్యూర్ సిస్టమ్ కంపెనీ



**జిన్నారం/ పటాన్‌చెరు, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని చెట్లపోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్యాన్ ఫ్యూర్ సిస్టమ్ పరిశ్రమ వారి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను పరిశ్రమ ప్రతినిధులు సుదీప్ సంగమేశ్వరన్, నేకర్ బస్వా రాజ్ తో కలిసి ప్రారంభించారు. సుమారు రూ.3 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను పరిశ్రమ ప్రతినిధుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు త్రాగు నీటి కోసం అందజేశారు. ఈ ప్లాంట్ ప్రారంభ సమావేశంలో పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ...విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి మాట్లాడుతూ.. విద్యార్థుల తాగునీటి కోసం అడిగిన వెంటనే పాఠశాలకు 1000 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో వాటర్ ప్లాంట్ వితరణ చేసిన మన స్యాన్ ఫ్యూర్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జీఎం రాజశేఖర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ హెచ్ఆర్, రాజ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉపాధ్యాయులు షాకీర్ హుస్సేన్, శ్యాంసుందర్, సుభాస్కర్, వేణుబాబు, జగదీష్, డైరెక్టర్లు సుదీప్ సంగమేశ్వరన్, నేకర్ బస్వరాజ్, జీఎం రాజశేఖర్ రెడ్డి, హెచ్ ఆర్ ప్రదీప్ కుమార్, ఫైనాన్స్ హెడ్ రాజ్ కుమార్, కాశీనాథ్,విద్యార్థులు పాల్గొన్నారు.


## బలవర్ధక ఆహారంతోనే క్షయవ్యాధి నివారణ

- జెఎంసి ప్రైమరీ హెల్త్‌సెంటర్ డాక్టర్ సుష్మ




**జవహర్‌నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** బలవర్ధకమైన పౌష్టిక ఆహారంతోనే క్షయ వ్యాధిని నివారించవచ్చునని దగ్గు తుమ్ములు వచ్చినప్పుడు క్షయ వ్యాధిగ్రస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుష్మ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టివి ముక్ భారత కార్యక్రమంలో భాగంగా పాన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ క్షయ బారిన పడిన వ్యక్తులకు సరైన చికిత్స అందించకుంటే కుటుంబంలో ఇతరులకు సోకే అవకాశాలు ఉన్నాయని అవగాహనతోనే క్షయవ్యాధిని నివారించవచ్చునని అన్నారు. అనంతరం 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ ప్రమీల, టీవీ సూపర్వైజర్ ఫాతిమా, సిబ్బంది జైహింద్, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలోని సురేష్ సేవా సమితి వారు ఆదివారం 20వ తారీకు రోజున ఏర్పాటు చేయనున్న చలివేంద్రాన్ని తమ హస్తాలతో ప్రారంభోత్సవం చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే గారికి ఆహ్వాన పత్రికను అందజేస్తూ కోరారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సామాజిక సేవకులకు నా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు అన్నారు. ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ మే నెలలో ఎండ తీవ్రతని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తుంటామని దారిన వెళ్లే బాటసారులు మచ్చ బొల్లారం మార్కెట్లోని దుకాణదారుల కు ఉపయోగకరంగా ఉంటుందని ఈ సంవత్సరం 25వ సంవత్సరము కావడంతో సూర్య భగవానుని పూజా కార్యక్రమం అన్న ప్రసాదం వితరణ చేయుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శరణగిరి విజయ్, బాలేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర నగర్‌లోని శాంతినికేతన్ హైస్కూల్‌లో జరిగే కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డేకు గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు పట్టబద్రులు అయి అలరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ చిన్నారులు కొత్త దశలోకి అడుగుపెడుతున్నందుకు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చటి తెలంగాణను ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే..

- జవహర్‌నగర్ నా గుండెకాయ లాంటిది.. ఎప్పటికీ రుణపడి ఉంటా..
- మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి





**జవహర్‌నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** కరోనా కంటే డేంజరస్ గా కాంగ్రెస్ ప్రభుత్వం తయారయిందని రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కనుమరుగైందని పేద ప్రజలకు పనులు దొరక్క పోవడంతో అప్పుల పాలవుతున్నారని బి ఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలు ఆనందంగా ఉన్నారని పచ్చని తెలంగాణను కాంగ్రెస్ 16 నెలల్లోనే కాకా వికలంగా మార్చిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి దుయ్యబట్టారు. వరంగల్ లో ఈనెల 27న నిర్వహించనున్న బి ఆర్ఎస్ రజితోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మాజీ మేయర్ మేకల కావ్య పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో గురువారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు పిట్టల్లా రాలుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుందని రెండు లక్షల రుణమాఫీ వట్టి మాటేనని యావత్ తెలంగాణ సమాజం మాజీ సీఎం కేసీఆర్ ను కోరుకుంటున్నారని మళ్లీ వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. జవహర్ నగర్ లో గతంలో రూ. 350 కోట్లతో నేను చేసిన అభివృద్ధే కనిపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పైసా పని కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన బి ఆర్ఎస్ ప్రభుత్వం తగ్గిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వాసనను పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. జవహర్ నగర్ నా గుండెకాయ లాంటిదని పదవి ఉన్నా లేకున్నా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎలాంటి ఆధారం లేకుండా రేకుల ఇళ్లల్లో ఏళ్ల నాటి నుంచి జీవిస్తున్న పేదలకు జీవో నెంబర్ 58 59 తో క్రమబద్ధీకరించి వారి జీవితాల్లో మాజీ సీఎం కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈనెల 27న వరంగల్లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జవహర్ నగర్ లోని అరుంధతి నగర్, అంబేద్కర్ నగర్, బాలాజీ నగర్ లో ఇంటింటి ప్రచారం చేసి కార్యకర్తలను ప్రజలను ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి, మేక లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, సతీష్ కుమార్, ఉద్యమకారులు పోరం జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుధాకర్ చారి, ప్రసాద్ గౌడ్, మహేష్ , నరసింహ యాదవ్, సిద్దులు యాదవ్, సోమయ్య గౌడ్, మహేందర్ యాదవ్, బాలస్వామి, అహ్మద్ భాషా, సంధ్య ,మంజుల, కేతమ్మ, సాదిక్, మతిన్ ,సాయి, నవీన్ గౌడ్ ,సత్యం, ప్రశాంతి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**జవహర్‌నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిబాబా కమాన్ సమీపంలో మాజీ కార్పొరేటర్ జిట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ మేకల కావ్య సమక్షంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ వేసవి దృష్టిలో పెట్టుకొని అత్యవసరమైతేనే ప్రజలు బయటికి వెళ్లాలని అన్నారు. వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు ఇప్పటికే సూచించామని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం శుభ పరిణామ మన్నారు. అలాగే ఈ వేసవికాలంలో పక్షులకు ప్రత్యేకమైన నీటి సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేక తొట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేక లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, సతీష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల ముదిరాజ్ ,జవహర్ నగర్ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ చారి, నాయకులు నరసింహ యాదవ్, ప్రసాద్ గౌడ్, నవీన్ గౌడ్, మహేష్ ,కాసిం, ప్రశాంతి, శోభ, మంజుల, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క తొలగించాలి

- చెరువులోని గుర్రపు డెక్కను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** చెరువులోని గుర్రపు డెక్కన్ పరిశీలిస్తున్న నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. పటేల్ కుంట చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని జోనల్ కమిషనర్‌కు ప్రత్యేకంగా విన్నవించడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. తొందరలోనే పటేల్ కుంట చెరువులో కూడా ఎఫ్ టి సి యంత్రం ద్వారా గుర్రపు డెక్క తొలగిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. ఎంటమాలజీ సిబ్బందితో గుర్రపు డెక్క పై కెమికల్ స్ప్రే చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డి, బాలరాజ్, రామచందర్, యూసుఫ్, మంగోల్ శివకుమార్, శ్రీనివాస్, నరసింహా, ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలి



- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రం అందజేత

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించాలని గురువారం భౌరంపేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారంలో ఒక్క రోజు కూడా సరిగ్గా సరఫరా కావడం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రెండు మూడు రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబేడి బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేకర్ ముదిరాజ్, కటకం వీరేశ్, గోపాల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా యోగా క్లాసులు



**అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సామాజిక కార్యకర్త, ప్రకృతి ప్రేమికుడు భోగ విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. శ్రీ సత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ రంజిత్ గురూజీ ఆధ్వర్యంలో ఓల్డ్ ఆల్వాల్ వి బి ఆర్ గార్డెన్ లో ఉచితంగా నిర్వహిస్తున్న యోగ శిక్షణ కార్యక్రమంలో అబ్యాసకులకు అమృతహారం తీసుకోవడం కోసం సుమారు 200 స్టీల్ ప్లేట్స్ ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించి, ప్రకృతిని కాపాడాలని తెలిపారు. రోజు రోజుకు పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని పూర్తిగా ప్రారద్రోలాలని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటేనే భవిష్యత్ తరానికి మంచి వాతావరణం కల్పించిన వరమవుతామని వారు తెలిపారు. కార్యక్రమం రంజిత్ గురూజీ, పెద్ద సంఖ్యలో యోగాబ్యాసకులు పాల్గొన్నారు.

## ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థ అమలు

- ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- రెవెన్యూ అధికారులకు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్17,(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం పై తహాసీల్దార్లు, జిల్లా రెవెన్యూ అధికారులకు అవగాహన కల్పించేందుకు అదనపు కలెక్టరు విదయేందరర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టరు గౌతం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆర్ఓఆర్ చట్టంలోని అన్ని అంశాలను క్షుణ్ణంగా చదివి పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. 1989 ఆర్ఓ ఆర్ చట్టం లోని అంశాలు భూభారతి లోని అంశాలు కొంత వరకు సిమిలర్ గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణీలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు.ఈ అధికారాలతో రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రతిది ఆన్ లైన్ ద్వారా డిజిటల్ రికార్డులను నిర్వహించాలని కలెక్టరు అధికారులకు సూచించారు.రెవెన్యూ అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చే వరకు ప్రొసిడింగ్స్ ద్వారా మాన్యువల్ గా నిర్వహించాలని, నూతన మార్గదర్శకాలతో సమ్మతించడం, తిరస్కరించడం చేయలని కలెక్టరు స్పష్టం చేసారు. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యతులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.


గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంతే కాకుండా భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని కలెక్టరు సూచించారు. ఈ నెల 19 నుండి జిల్లాలో అవగాహన సదస్సులు ఉంటాయని ఈ సదస్సుల ద్వారా భూభారతి చట్టం పై ప్రజలకు, రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, డిప్యూటి కలెక్టరు వంశీ మోహన్, తహాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రెండో రోజుఘనంగా నవమ వార్షికోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీగూడలో నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకం ,మూలమంత్ర జపము, మంటప స్థాపిత దేవత పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి .ఆలయంలో స్వయంగా భక్తులచే లక్ష్మీ గణపతి హోమం, లక్ష్మీ కుబేర హోమం, లక్ష్మీ నారసింహ హోమం, సుదర్శన హోమం, చండీ హోమం, మృత్యుంజయ ,రుద్ర హోమం వంటి హోమాలను చేయించారు. .తదనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ గావించారు .అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు కుమారులను చంపి తల్లి ఆత్మహత్య..







**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** కుటుంబ కలహాలు, మానసిక సమస్యలతో విసిగి వేసారి పోయిన ఓ తల్లి తన ఇద్దరు కుమారులను చంపి తను ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న. జీడిమెట్ల పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన తేజ అనే మహిళ (30) తన ఇద్దరు కుమారులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కేంద్రం బాలాజీ లేఔట్ లో సహస్ర మహేష్ హైట్స్ అనే అపార్ట్మెంట్ లో జీవిస్తున్నారు. తేజ అనే మహిళ కు హర్షిత్ (11) ఆశిష్( 8) సంవత్సరాల వయసు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. తేజ తన ఇద్దరు కుమారులను కొబ్బరి బొండం నరికే కత్తితో నరకడంతో హర్షిత్ రెడ్డి (11) సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆశీస్సు రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. తన ఇద్దరు కుమారులను కత్తితో నరికిన అనంతరం తల్లి తేజ ఆమె నివాసం ఉండే అపార్ట్మెంట్ చివరి అంతస్తు పైకెక్కి కిందికి దూకి ఆత్మహత్య చేసుకుని అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు, బాల్ నగర్ ఏసిపి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు . మృతురాలు తేజ తను మరణించడానికి ముందు ఆరు పేజీల ఉత్తరమును రాసిపెట్టినట్లు, అందులో తమ కుటుంబ కలహాలు, మానసిక సమస్యతో పాటు తనకు తన పిల్లలకు, తనకు ఉన్న ఆరోగ్య సమస్యల కారణంగా భర్తపై ఉన్న కోపంతో తన పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసు కుంటున్నట్లు ఉత్తరములో రాసిపెట్టిందని ఆ ఉత్తరంలో పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## సైలాని బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ లాల్ సాహెబ్ గూడ ఫేజ్ - 2 లోని సైలాని బాబా దర్గా ఉర్స్ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, వాహిద్, అజయ్ గుప్తా, సాయిబాబా, మసూద్, సురేష్, జునైద్ , శివ నాయక్ , ఆసిఫ్, ప్రసాద్, దర్గా కమిటీ సభ్యులు రసూల్ భాయ్, మౌలానా, శంషీర్, ఫరీద్, మామూ పాల్గొన్నారు.

# సామాన్యుడి ఫోన్‌కాల్‌తో స్పందించిన మున్సిపల్ కమిషనర్

- నిమిషాల వ్యవధిలో సమస్య పరిష్కారానికి శ్రీకారం
- మున్సిపల్ అధికారి సేవలు ప్రశంసనీయం
- కమిషనర్ ఆయాజ్‌కు అభినందనల వెల్లువ






**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఒక్కొక్కసారి పనులు కావడం లేదు కానీ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అందుకు విరుద్ధంగా సామాన్యుడు సైతం ఒక్క ఫోన్ కాల్ చేసి సమస్య తెలిపితే క్షణాల్లో స్పందించి సమస్యలు పరిష్కరిస్తూ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ఆయన తన సేవలను అందిస్తున్నారు. ఇటీవల జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు ఎంప్లాయిస్ కాలనీలో ఇండ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు బాగా పెరిగి అక్కడ నివాసం ఉంటున్న వారు దోమల బెడద ఎక్కువ ఉందని ఈ సమస్యను అదే వార్డుకు చెందిన తిప్పారపు సుధాకర్ రావు ఒక్క ఫోన్ కాల్ చేసి మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ కు తెలపగా స్పందించిన ఆయన సుమారు 15 మంది మున్సిపల్ కార్మికులను ఆ స్థలానికి పంపించి చదును చేసి వారికి దోమల బెడద లేకుండా చేసి వార్డు ప్రజల చేత శభాష్ కమిషనర్ అనిపించుకున్నారు. ఇలాంటి సమస్యలు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఎన్నో ఉన్నాయి ఆయన దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు.

**పాలకవర్గం లేకపోయినా సమస్యల పరిష్కారానికి కృషి....**

ఈ సంవత్సరం జనవరి 26 తో మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం ముగిసిన విషయం అందరికీ తెలిసిందే. చైర్మన్ కౌన్సిలర్లు ఎవరు లేకపోయినాప్పటికీ ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో జమ్మికుంట మున్సిపాలిటీలో పారిశుధ్రంపై కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కా ప్రణాళికతో పట్టణ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. మున్సిపల్ కార్యాలయంలో తన ఆధార్‌లో ఉన్న పేరు కాకుండా తప్పుగా నమోదయిందని 28వ వార్డుకు చెందిన తిప్పారపు సుధాకర్ రావు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన విచారణ చేపట్టి ఆ సమస్యను తక్షణమే పరిష్కరించి నాకు న్యాయం చేశారని సుధాకర్ రావు తెలిపారు. పబ్లిసిటీకి దూరంగా ప్రజలకు దగ్గరగా తన అడ్మినిస్ట్రేషన్‌లో మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న కమిషనర్ సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అధికారి జమ్మికుంట మున్సిపాలిటీకి లభించడం జమ్మికుంట పట్టణ ప్రజల అదృష్టమని ఆయన స్పష్టం చేశారు.

## నిరుపేద కుటుంబాలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్



**జమ్మికుంట ఏప్రిల్ 17 ( నినాదం న్యూస్):** పేద కుటుంబంలో ఉండి పరిస్థుతులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ప్రణవ్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని,వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

### అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్. జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసకు వచ్చిందని, పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో గల ప్రతీ గ్రామంలో భారత రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ గొప్పతనం తెలిపేందుకు జై బాపు, కేంద్ర హోంమంత్రి నిండు లోక్ సభలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అవమానిం చేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై భీం ,రాజ్యంగ పరిరక్షణకు జై సంవిధాన్ నినాదాలు ఎత్తుకున్నట్టు తెలిపారు. ఓవైపు కేంద్రంలోని బీజేపీ కుట్రలను ఎండగడుతూనే మరోవైపు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఈ సందర్భంగా ఎలగందల్ గ్రామంలో సీఎంర్ఫ్ లబ్ధిదారులకు, చెక్కులు అందించారు.ఇట్టి కార్యక్రమంలో కొత్తపల్లి మండల కో ఆర్డినేటర్ సత్య ప్రసన్న గారు, కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, ఎలగందల్ గ్రామశాఖ అధ్యక్షులు ఆరె మల్లేశం, మాజీ సర్పంచ్ నిమ్మల అంజయ్య, గుండ మల్లేశం, మడుపు మోహన్, శ్రవణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న యాజమాన్యం

- అనుమతులు లేని పాఠశాలలపై చర్యలేవి..?
- ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్




**జమ్మికుంట ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పాఠశాల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ కాకతీయ ఏకశిల పలు కార్పొరేట్ పాఠశాలల్లో 2023-24 విద్య సంవత్సరం ముగియక ముందే 2025-26 విద్య సంవత్సరం అడ్మిషన్లు చేస్తూన్నారని పి ఆర్ ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని శ్రీ కాకతీయ పాఠశాల యాజమాన్యం శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని గ్రామాల్లో తిరుగుతు పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. మరికొన్ని పాఠశాలలు పెద్ద పెద్ద హెండిగ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని ఇవన్నీ జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విద్యార్థులను తల్లితండ్రులను మోసం చేస్తున్నారని ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలకు సరైన గ్రౌండ్ మరియు ఇరుకు గదుల్లో పాఠాలు బోధిస్తున్నారని ఇది ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. వెంటనే విద్యా శాఖ అధికారులు స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో మండల విద్యా శాఖ కార్యాలయం ముట్టడిస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్, ఉపాధ్యక్షులు కనకం సాగర్, కోశాధికారి విష్ణు నాయకులు సందీప్ రాహుల్ మణి తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ మేళా




**కరీంనగర్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** పోషణ పక్షము ప్రీస్కూల్ మేళ మల్కాపూర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మల్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా ప్రీస్కూల్ మేళా నిర్వహించడం జరిగింది శ్యామ్ పిల్లలకి ఆకలి పరీక్షలు చేయించడం జరిగింది. అలాగే శ్యామ్ మాన్ పిల్లలకి ఆరోగ్య పరీక్షలు చేయించడం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రములకు పిల్లల్ని పంపించాలని ఆటపాటల ద్వారా విద్య అంగన్వాడీ కేంద్రంలో అందిస్తారని పిల్లలు గర్భవతులు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఆకుకూరలు పప్పులు, కూరగాయలు కిచిడి వండి పెట్టాలని పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని అన్ని నేర్పించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని తల్లులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ అరుణ ఏఎన్ఎం అరుణసరస్వతి వివోఏలు సరిత అనుష జ్యోతి అంగన్వాడీ టీచర్స్ హేమలత లావణ్య సుష్మ ఆయాలు తల్లులు హాజరైనారు.

## అందరి సహకారంతోనే బ్రహ్మోత్సవాలు విజయవంతం

### శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమం విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఇల్లంతకుంట దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, అపర భద్రాద్రి ఇల్లంతకుంట రాములోరి ఆలయ క్షేత్రంలో 2025 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల ఏప్రిల్ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు అంటే 13 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ 13 రోజులు కార్యక్రమాల్లో లక్షలాది మంది భక్తులు స్వామివార్ల ను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషం కలిగించిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు పెద్ద ప్రతం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగిందని భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ ధర్మకర్తల మండలి తరఫున అన్ని ఏర్పాట్లు చేసాం అని ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ధర్మకర్తల మండలి దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామని ఆయన అన్నారు. మాకు సహకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది,వారికి వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మండల ప్రజలకు దేవస్థానం యొక్క అధికారుల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు మా ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మహేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి, రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజేందర్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపిని బలోపేతం చేయడానికి కృషి చేయాలి

### కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ది ఫెయిల్యూర్ గవర్నమెంట్

### అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసింది

### బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కరీంనగర్ దూబాల శ్రీనివాస్



**కరీంనగర్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను నట్టేట మోసం చేసిందని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ది ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఘాటుగా విమర్శించారు. గురువారం రోజున గన్నేరువరం మండలం బిజెపి శాఖ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, గన్నేరువరం మండలంలో బిజెపి ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఆ దిశలో మండల, గ్రామ, పోలింగ్ బూత్ స్థాయి నియామకాల ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల దృష్టిఉంచుకొని పార్టీని మరింత పటిష్టం చేయాలని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలు,420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైనందున , ప్రభుత్వ తీరును ఎండగట్టడానికి పోరాటాలు చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కార్యక్రమాలు రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. 16 నెలల కాలంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చిందని , అందుకే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ సిట్టింగ్ సీటునే కోల్పోయిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ముఖం చెల్లలేక టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయడానికిభయపడిందన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పోటీకి జంకుతుందని , అక్కడ ఎంఐఎం లాంటి పార్టీకి మద్దతిస్తుందన్నారు., ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన ఆదరణ కరువైందని, కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించే పరిస్థితి ఎప్పుడో పోయిందని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్ళించడానికి, వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ రోజుకో రాజకీయ డ్రామా చేస్తూ కాలం వెళ్లదీయడానికి నానా తంటాలు పడుతుందని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామచంద్రం, బద్దం అనంతరెడ్డి ,చంద్రయ్య ,బలరాం రెడ్డి, అటికం రామచంద్రం, బండి తిరుపతి ,గట్టు కిషన్, బుర్ర సత్తయ్య, బోయిన మల్లయ్య, లక్ష్మం పతి కుర్ర హరీష్, నందికొండ సురేందర్ రెడ్డి ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సాయి గణేష్ ,గౌతమ్, వేణు ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు

- ఎంఎస్ కెరీర్ ట్రీ ఎచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియా (యూఎస్పీ) బృందాలకు కృతజ్ఞతలు చెప్పిన మేడ్చల్ జిల్లా వైద్య అధికారులు



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్17,(నినాదం న్యూస్):** కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా చెన్నైలోని ఎంఎస్ కెరీర్ ట్రీ ఎచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌లోని యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియా (యూఎస్పీ) సహకారంతో.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వినియోగం కోసం డెలివరీ బెడ్లు, బేబీ వార్మర్లు, బయోకెమిస్ట్రీ ఎనలైజర్‌లు, సెల్ కౌంటర్ మెషీన్‌లు, వంటి వైద్య పరికరాలను అంతైపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఉమాగౌరీకి పరికరాలను అందచేశారు. ఎంఎస్ కెరీర్ ట్రీ ఎచ్ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమి టెడ్ యునైటెడ్ స్టేట్స్ ఫార్మకోపియా (యూఎస్పీ) బృందం చేసిన కృషిని, వైద్య ఆరోగ్యశాఖకు అందించినందుకు డా క్టర్ ఉమా గౌరి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య అధికారి కీసర డివిజన్ డా సత్యవతి, కార్యాలయం సూపరింటెండెంట్ మహమ్మద్ సలీం, ఎన్ఎచ్ఎమ్ జిల్లా ప్రొగ్రామ్ అధికారిని మంజుల రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగపడేలా కొనుగోలు కేంద్రాలు ఉండాలి

### మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** రైతులకుఉపయోగపడేలా కొనుగోలు కేంద్రాలు ఉండాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోనగంటి సం పత్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మార్కెట్ చైర్పర్సన్ కొల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా ప్రారంభించారు .

ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉపయోగ పడేలా కొనుగోలు కేంద్రం ఉండాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. దళారులు రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండి అన్ని రకాల సౌకర్యాలు అందజేయడం జరిగింది అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని కోరారు.

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం... మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న....**

అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు పండించిన పంటను నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, రైతులను మోసగించే విధంగా దళారులు కానీ మిల్లర్లు కానీ ప్రయత్నించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వమని రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రమేష్, మార్కెట్ సెక్రటరీ ఆర్ మల్లేష్, అగ్రికల్చర్ ఆఫీసర్, హమాలీ అధ్యక్షుడు రాజేశ్వర్రావు, మార్కెట్ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** ఇటీవల ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ ఐయన్టియస్ఓ విజయవాడ వారు వివిధ సబ్జెక్టులకు నిర్వహించిన ఒలంపియాడ్ పోటీలలో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో 8మంది విద్యార్థు టాప్ 5 స్థానాలను కైవశం చేసుకున్నారు. ఇందులో భాగంగా గణితంలో 6వ తరగతికి చెందిన టి. విరాట్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంకు 7వ తరగతికి చెందిన ఎ. ఆశ్రిత్ జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు తిలక్ ఇస్రాని జాతీయస్థాయిలో 3వ ర్యాంకు 8వ తరగతికి చెందిన వెల్ది హర్షిని, సిరి రెడ్డి జాతీయస్థాయిలో 5వ ర్యాంకు, ఆప్టిట్యూడ్ విభాగంలో 7వ తరగతికి చెందిన ఆశ్రిత్ జాతీయస్థాయిలో 5వ ర్యాంకు 8వ తరగతికి చెందిన జె. సాయి రిషిత్ జాతీయ స్థాయిలో మూడవ ర్యాంకు సాధించి బహుమతులు మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ తెలిపారు. వీరితోపాటు 23 మంది విద్యార్థులు గణితము, ఆప్టిట్యూడ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులను పారమిత హెరిటేజ్ పారమెత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్.వి. రమణ, వినోద్ రావు, వియుయం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము గైడ్ టీచర్స్ ప్రదీప్ కుమార్, అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే భూ భారతి చట్టం

- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):** భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు.గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.

భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు.

భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూధార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవితాపాన్ని తీర్చడంలో కొబ్బరినీళ్లు ముందుంటాయి



పొటాషియం, మెగ్నీషియం, సోడియంలాంటి ఎలక్ట్రోలైట్లతోపాటు అనేక పోషకాలతో నిండిన ఈ నీళ్లు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంతోపాటు కండరాలు, నరాల పనితీరుకు మద్దతునిస్తాయి. అలాంటి కొబ్బరినీళ్లకు ఇతర పదార్థాలను జోడించడం ద్వారా మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు సమకూరుతాయి.

**పుదీనా :** కొబ్బరి నీళ్లకు పుదీనాను జోడిస్తే..



అద్భుతమైన రిఫ్రెషింగ్ డ్రింక్ తయారవుతుంది. ఇది శరీరాన్ని చల్లబరచడంతోపాటు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సమర్థంగా పనిచేస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. పుదీనాలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు.. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.

**నిమ్మరసం :** విటమిన్ సితోపాటు హైడ్రేషన్‌కు



మద్దతునిచ్చే ఎంజైమ్‌లు నిమ్మరసంలో పుష్కలంగా ఉంటాయి. ఆమ్ల స్వభావం కలిగిన నిమ్మరసం, ఆల్కలీన్ కొబ్బరినీళ్లతో కలిసి.. శరీర పీహెచ్‌ను సమతుల్యం చేయడంలో సాయపడుతుంది.

**తేనె :** కొబ్బరినీళ్లకు తేనె కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతున్నది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, ఎంజైములు, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొబ్బరినీటిలోని ఖనిజాలతో కలిసి.. ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యానికి అండగా నిలుస్తాయి.

**చియా విత్తనాలు :** ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ




యాసిడ్స్ పుష్కలంగా లభించే చియా విత్తనాలను కొబ్బరినీళ్లలో కలిపితే.. శరీరానికి కావాల్సిన శక్తినిచ్చే పానీయం సిద్ధమవుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరం ఎక్కువసేపు హైడ్రేటెడ్‌గా ఉండటంలో సహాయపడుతుంది. గుండె, మెదడు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. కొబ్బరినీళ్లలోని పొటాషియం, మెగ్నీషియం.. నల్ల ఉప్పులోని సోడియం, ఐరన్, సల్ఫర్ వంటి ఖనిజాలు కలిసి.. ఎలక్ట్రోలైట్ రిచ్ డ్రింక్‌గా తయారవుతుంది. నల్ల ఉప్పులోని కార్మినేటివ్ లక్షణాలు.. ఆకలిని నిరోధిస్తాయని ఆయుర్వేదం చెబుతున్నది. ఇవి కొబ్బరినీళ్లతో కలిసినప్పుడు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



# యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి





యాలకులని మనం ఎంతో పూర్వకాలం నుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..**

రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్దకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగితే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకులు పోతాయి. శ్వాస సరిగ్గా ఆడుతుంది.

**గాఢ నిద్రకు..**


యాలకుల్లో ఒత్తిడిని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. యాలకులను రోజూ తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. యాలకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తం కారే సమస్య తగ్గుతుంది.

**క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు..**

యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో కణాలు సురక్షితంగా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. అధిక బరువు ఉన్నవారు రోజూ యాలకులను తిని నీళ్లను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

# నిద్రతోనే.. గుండె భద్రం!

**మనిషి బతకాలంటే.. 'తిండి నిద్ర' అత్యవసరం. వీటిలోనూ కడుపు నిండా తిండికన్నా.. కంటి నిండా నిద్రే ముఖ్యం! లేకుంటే.. అనారోగ్యాల పాలవ్వడం ఖాయం! అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా ఇదే విషయం చెబుతున్నది. తాజాగా, ఆరోగ్యకరమైన నిద్రకు గుండె ఆరోగ్యానికి మధ్య ఉండే సంబంధం గురించి ఓ అధ్యయనం నిర్వహించింది. ఇందుకు సంబంధించిన విషయాలను 'కార్డియోవాస్కులర్ క్వాలిటీ అండ్ అవుట్ కమ్స్'లో ప్రచురించింది. రాత్రిపూట ఎన్ని గంటలు నిద్రపోతున్నారు? నిద్ర పట్టడానికి ఎంత సమయం తీసుకుంటున్నారు? పగటిపూట ఎంతసేపు కునుకు తీస్తున్నారు? ఇలాంటి అంశాలన్నీ హృదయ సంబంధ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని ఈ సందర్భంగా పరిశోధకులు వెల్లడించారు.**



నిద్రతోపాటు శరీరంలో కొవ్వు శాతం, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, రక్తపోటు సహా వివిధ ఆరోగ్య సమస్యలు హృదయ సంబంధ రోగాలను పెంచుతాయని హెచ్చరిస్తున్నారు. పెద్దవాళ్లకు ప్రతిరోజూ రాత్రిపూట 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. ఇది ఎక్కువైనా.. తక్కువైనా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. రాత్రిపూట 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల గుండెలో దడ, కార్డియోమెటబాలిక్ సిండ్రోమ్ (టైప్-2 డయాబెటిస్, గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే అవకాశం ఉండటం), రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అదే సమయంలో ఎక్కువ నిద్రకూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. రాత్రిపూట 9 గంటల కంటే ఎక్కువసేపు నిద్రపోవడం వల్ల కార్డియోమెటబాలిక్ సిండ్రోమ్, ధమనులు గట్టిపడటం, పక్షవాతం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. నిద్రపట్టడానికి ఎక్కువ సమయం తీసుకోవడం, రాత్రిపూట మాటిమాటికీ మెలకువ రావడం, రాత్రిళ్లు ఎక్కువగా మేల్కొని ఉండటం, నిద్రాభంగం (ఎవరో ఒకరు నిద్ర లేపడం) లాంటివీ గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. సోషల్ జెట్‌లాగ్ వల్ల అధిక బరువు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. అదే సమయంలో కాంతి, గాలి, శబ్ద కాలుష్యాలతోపాటు భద్రతలాంటి పర్యావరణ సామాజిక అంశాలు కూడా నిద్ర ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయట. అందుకే, ఉరుకుల పరుగుల జీవితంలో నిద్రాహారాలు మానేయడం మంచిదికాదని సూచిస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నా.. రాత్రిపూట తగినంతగా నిద్రపోవాలని చెబుతున్నారు.



# బ్యాంక్ ఖాతా లేకున్నా చెల్లింపులు చేయవచ్చు..

ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం పెరగడంతో నేడు డబ్బు లావాదేవీలలో భారీ మార్పు వచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా పెరుగుతున్నాయి. చిన్నపాటి చెల్లింపుల నుంచి ఫీజు చెల్లింపుల వరకు కూడా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. డిజిటల్ చెల్లింపు సౌకర్యాలను అందించే ప్లాట్‌ఫామ్‌లు ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడానికి కొత్త లక్షణాలను కూడా ప్రవేశపెడుతున్నాయి. లక్షలాది మంది వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే ఒక ఫీచర్‌ను కూడా %ఛాష్ట్రశీఅవూవ% ప్రవేశపెట్టింది. అవసరమైన సమయాల్లో తన వినియోగదారులకు సహాయం చేయడానికి %ఛాష్ట్రశీఅవూవ సర్కిల్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ సహాయంతో వినియోగదారులు తమ కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు చెల్లింపులు చేయగలుగుతారు. బ్యాంకు ఖాతా లేని లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఉపయోగించని వారికి ఈ ఫీచర్ ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. అలాంటి వినియోగదారులు %ఖూ×% ఉపయోగించే వారి స్నేహితులకు చెల్లింపులు చేయగలుగుతారు.

**ఒక పెద్ద సమస్యను పరిష్కరించింది:**

ఈ ఫీచర్‌ను ప్రారంభించింది. గతంలో దీన్ని యాప్‌కు మాత్రమే పరిమితం చేసింది. కానీ ఇప్పుడు దీనిని ఫోన్‌పేలో కూడా అందుబాటులోకి తెచ్చారు. తన అధికారిక ఖాతా నుండి ఒక పోస్ట్ ద్వారా సర్కిల్ ఫీచర్ రాకను ప్రకటించింది. బ్యాంక్ ఖాతా లేదా నెట్ బ్యాంకింగ్ సౌకర్యం లేని సభ్యులకు మీరు ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలనుకుంటే మీరు ముందుగా ఆ సభ్యుడిని ఖాతాకు జోడించాలి. దీని తర్వాత మాత్రమే మీరు వారికి చెల్లింపులు చేయగలుగుతారు. ప్రకటన సభ్యులందరూ చెల్లింపు కోడ్‌ను స్కాన్ చేస్తే, చెల్లింపు అభ్యర్థన ప్రాథమిక సభ్యునికి చేరుతుంది. ఆ తర్వాత మీరు చెల్లింపును సులభంగా చేయగలుగుతారు.

**సర్కిల్ ఎలా పనిచేస్తుంది..**





యూపీఐ సర్కిల్ ఫీచర్‌ను ఉపయోగించడానికి ముందుగా మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్‌ను తెరవండి. ఇప్పుడు మీరు యాప్‌లో కిందికి స్క్రోల్ చేసినప్పుడు మీకు సర్కిల్ ఎంపిక కనిపిస్తుంది. సర్కిల్ ఎంపికపై క్లిక్ చేసిన తర్వాత మీరు మీ సన్నిహితులు, కుటుంబ సభ్యులను మీ ఖాతాకు జోడించవచ్చు. ప్రాథమిక వినియోగదారులు తమ యాప్‌కు ద్వితీయ వినియోగదారులను జోడించడానికి లేదా కోడ్‌ను ఉపయోగించవచ్చు. సభ్యులను జోడించిన తర్వాత మీరు ఇతరులకు ఆన్‌లైన్ చెల్లింపులను సులభంగా చేయవచ్చు. ఇక్కడ ప్రాథమిక వినియోగదారుడు యూపీఐ సర్కిల్‌ను సృష్టించవచ్చు. ఈ సర్కిల్‌లో గరిష్టంగా ఐదుగురు వ్యక్తులను చేర్చవచ్చు. వీరు ద్వితీయ వినియోగదారులు. ప్రాథమిక వినియోగదారు యూపీఐ ఖాతాను ఐదుగురు వరకు ఉపయోగించవచ్చు.

### 1959లో 10 గ్రాముల గోల్డ్ ధర ఎంతో తెలిస్తే..

# టైమ్ మెషీన్ కావాలంటారు

ఒకప్పుడు మనదేశంలో పది గ్రాముల బంగారం ధర 100 రూపాయలుండేది. ఇప్పుడు అదే పది గ్రాములు లక్షకు చేరుకుంటోంది. వంద నుంచి లక్ష దాకా సాగిన బంగారం జర్నీలో ఎన్నో మలుపులు. ప్రతీ మలుపూ ఆసక్తికరమే. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సాగిన బంగారం ధరలపై ఓ లుక్కేద్దాం పదండి. మీరు నమ్మేరు నమ్మకపోయేరు.. 1959లో పది గ్రాములు పసిడి ఫస్ట్‌టైమ్ 100 రూపాయలను టచ్ చేసింది. 20 ఏళ్ల తర్వాత 1979లో అదే పదిగ్రాముల బంగారం ధర వెయ్యి రూపాయలైంది. అది కాస్తా 2007 నాటికి 10వేలు అయింది. ఇలా పదింతలు పెరగడానికి పట్టిన సమయం 28 ఏళ్లు. వెయ్యి నుంచి 10వేలు పెరగడానికి దాదాపు మూడు దశాబ్దాలు తీసుకున్న కనకం.. 40వేల రూపాయలు పెరగడానికి జస్ట్ నాలుగంటే నాలుగే ఏళ్లు తీసుకుంది. 2021లో తులం బంగారం 50వేలుంటే.. ఈ ఏడాది ఏకంగా 90వేలు దాటింది. గోల్డ్ రేట్ వంద నుంచి వెయ్యి రూపాయలు పెరగడానికి 20 ఏళ్లు పట్టింది. వెయ్యి నుంచి 10వేల రూపాయలకు పెరగడానికి ఏకంగా 28 ఏళ్లు తీసుకుంది. అదే తులం బంగారం 10వేల నుంచి 50వేల రూపాయలను టచ్ చేయడానికి జస్ట్ 14 ఏళ్లు మాత్రమే పట్టింది. జాగ్రత్తగా గమనిస్తే.. 10వేలు ఎప్పుడైతే దాటిందో అప్పటి నుంచి బంగారం పరుగులు మొదలయ్యాయి. ఈ 14 ఏళ్ల పీరియడ్‌లోనే.. ప్రపంచంలో అత్యంత విలువైన మెటల్‌గా ఉన్న ప్లాటినంను కూడా క్రాస్ చేసి.. దాన్ని తొక్కుకుంటూ పైకి ఎగబాగింది గోల్డ్. అప్పటి వరకు అత్యధిక ధర పలికి.. మెటల్స్‌లో రారాజుగా బతికిన ప్లాటినం.. బంగారం దూకుడును తట్టుకోలేకపోయింది. ఇక 50వేలు దాటిన తరువాత పట్టపగ్గాలేవ్. నాలుగేళ్లు తిరిగే సరికి.. 90వేలకు వెళ్లి కూర్చుంది. 2025లో ప్రస్తుతం 98 వేల మార్క్‌ను దాటేసింది. ఈ ఏడాది చివరికల్లా లక్ష దాటి.. ఏకంగా లక్షా పాతిక వేలకు చేరుతుందన్నది.



# ఇప్పుడు బ్లింకింట్ ద్వారా కేవలం 10 నిమిషాల్లోనే ఎయిర్‌టెల్ సిమ్ కార్డ్!

బ్లింకిట్ అనేది 2013లో ప్రారంభమైంది. 2022లో ఫుడ్ డెలివరీ చైన్ జొమాటో బ్లింకిట్‌ను కొనుగోలు చేసింది. బ్లింకిట్ సేవ నేడు కేరళతో సహా వివిధ ప్రదేశాలలో అందుబాటులో ఉంది. బ్లింకిట్ కిరాణా సామాగ్రితో సహా అవసరమైన వస్తువులను 10 నిమిషాల్లో డెలివరీ చేస్తామని.. ప్రముఖ టెలికాం సర్వీస్ ఎయిర్‌టెల్ డెలివరీ సర్వీస్ బ్లింకిట్‌తో సహకారాన్ని ప్రకటించింది. 10 నిమిషాల్లో ఇళ్లకు సిమ్ కార్డులను డెలివరీ చేయడానికి ఎయిర్‌టెల్ బ్లింకిట్‌తో ఒప్పందం ప్రకటించింది. ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ సిమ్ కార్డులు మీ ఇంటికి డెలివరీ అవుతాయి. ఈ సేవ కోసం మీరు చాలా తక్కువ మొత్తాన్ని మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఈ సేవకు రుసుము రూ. 49. మీరు సిమ్ అందుకున్న తర్వాత మీరే




%ఖజ% ధృవీకరణను చేసుకోవచ్చు. ఆధార్ కార్డ్ ఆధారిత ధృవీకరణ ద్వారా సిమ్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. దీనితో పాటు ఎయిర్‌టెల్ ఈ సేవ ద్వారా మొబైల్ నంబర్ పోర్టబిలిటీ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. ఈ సేవను ఇతర నంబర్ల నుండి నంబర్లను ఎయిర్‌టెల్‌కు పోర్ట్ చేయడానికి ఉపయోగించవచ్చు. సిమ్ అందిన 15 రోజుల్లోపు యాక్టివేట్ చేసుకోవాలని ఎయిర్‌టెల్ తెలిపింది. "బ్లింకిట్ సిమ్‌ను డెలివరీ చేస్తుంది. వెరిఫికేషన్‌ను మీరే చేసుకునే సౌకర్యాన్ని ఎయిర్‌టెల్ అందిస్తోంది. సిమ్‌ను యాక్టివేట్ చేసిన తర్వాత, మీరు పోస్ట్‌పెయిడ్ ప్లాన్ లేదా ప్రీపెయిడ్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు" అని బ్లింకిట్ అల్బిందర్ ధిన్సా అన్నారు. ఈ సేవ ప్రస్తుతం ప్రారంభ దశలో ఉంది. ఈ సేవ ప్రస్తుతం దేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంది. 16 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంది.

# కార్ల ప్రియులను ఆకర్షిస్తున్న సన్‌రూఫ్ కార్లు..



భారతదేశంలో మధ్యతరగతి ప్రజలకు సొంత కారు అనేది ఓ ఎమోషన్. అందువల్ల పొదుపు చేసుకున్న సొమ్ముతో పాటు వాహన రుణాన్ని తీసుకుని మరీ సొంత కార్లు కొనుగోలు చేస్తూ ఉంటారు. అయితే మారుతున్న టెక్నాలజీ ప్రకారం ఇటీవల కాలంలో సన్‌రూఫ్ కార్లు అధికంగా మార్కెట్‌లోకి రిలీజ్ అవుతున్నాయి. కేవలం ప్రీమియం కార్లకు మాత్రమే ఉండే సన్‌రూఫ్ సాధారణ కార్లకు కూడా రావడంతో సన్‌రూఫ్ కార్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న బడ్జెట్ ఫ్రెండ్లీ సన్‌రూఫ్ కార్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. వెంటిలేటెడ్ సీట్లు కలిగిన అత్యంత సరసమైన కార్ల జాబితాలో టాటా ఆల్ట్రోజ్ రేసర్ ముందు వరుసలో ఉంటుంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్ టాప్-ఎండ్ ఆర్-3 వేరియంట్‌లో సన్‌రూఫ్ ఫీచర్ అందుబాటులో ఉంది. అలాగే ఆల్ట్రోజ్ శ్రేణిలోని మిగిలిన వాటిలా కాకుండా ఆల్ట్రోజ్ రేసర్ సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్‌తో జత చేసిన 1.2 లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ.11 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. వెంటిలేటెడ్ సీట్లు కలిగిన అత్యంత సరసమైన కార్ల జాబితాలో టాటా ఆల్ట్రోజ్ రేసర్ ముందు వరుసలో ఉంటుంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్ టాప్-ఎండ్ ఆర్-3 వేరియంట్‌లో సన్‌రూఫ్ ఫీచర్ అందుబాటులో ఉంది. అలాగే ఆల్ట్రోజ్ శ్రేణిలోని మిగిలిన వాటిలా కాకుండా ఆల్ట్రోజ్ రేసర్ సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్‌తో జత చేసిన 1.2 లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ కారు ధర రూ.11 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. కియా సైరోస్ ఇటీవల రిలీజ్ అయ్యింది. ఈ కారు కూడా ముందు, వెనుక వెంటిలేటెడ్ సీట్లతో పాటు సన్‌రూఫ్ ఫీచర్‌తో వస్తుంది. కియా సైరోస్ యొక్క హై-స్పెక్ హెచ్‌టీఎక్స్, హెచ్‌టీఎక్స్ ప్లస్, టాప్- స్పెక్ హెచ్‌టీఎక్స్ ప్లస్(ఓ) వేరియంట్లలో వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఆకట్టుకుంటాయి. అయితే రేంజ్-టాపింగ్ హెచ్‌టీఎక్స్ ప్లస్ (ఓ) ట్రిమ్ వెంటిలేటెడ్ రియర్ బెంచ్‌తో ఆకర్షిస్తుంది. అలాగే ఈ కారు ధర రూ.13.30 లక్షల నుంచి రూ.17.80 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. మారుతి సుజుకి ఎక్స్‌ఎల్6 కారు సుజుకి ఎర్టిగా కారు అంత ప్రజాదరణ పొందలేదు. కానీ ఈ ప్రీమియం ఎంపీవీ విస్తృత శ్రేణి అపమార్కెట్ లక్షణాలతో వస్తుంది. ఈ కారు ధర రూ.13.31 లక్షల నుంచి రూ. 14.71 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. ఈ ఫీచర్‌తో ఈ జాబితాలో అత్యంత సరసమైన ఎంపీవీగా ఉంటుంది. ఎంపీవీ ఈ ఫీచర్‌ను టాప్- స్పెక్ అల్ఫా ప్లస్ ట్రిమ్‌లో మాత్రమే కలిగి ఉంది. ఎక్స్‌ఎల్6కి శక్తినిచ్చేది 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్, ఇది ఐదు-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్, ఆరు-స్పీడ్ ఆటోమేటిక్ యూనిట్ వంటి ట్రాన్స్ మిషన్ ఎంపికలతో లభిస్తుంది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్‌యూవీల్లో టాటా నెక్సాన్ ఒకటి. రూ.13.30 లక్షల నుంచి 15.60 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఈ కారు ధర ఉంటుంది. ఈ కారు ఫియర్స్ ప్లస్ పీఎస్ ట్రిమ్ వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. వెంటిలేటెడ్ సీట్లతో భారతదేశంలో అత్యంత సరసమైన పెట్రోల్ సీఎన్‌జీ కారు కూడా ఇదే. ఈ ఎస్‌యూవీలో 1.2 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. అలాగే 1.5 లీటర్ డీజిల్ పవర్డ్ వెర్షన్ కూడా ఉంది. ట్రాన్స్‌మిషన్ ఎంపికల విషయానికి వస్తే సిక్స్ స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, ఏఎంటీ యూనిట్, ఏడు-స్పీడ్ డీసీటీ ఆటోమేటిక్ యూనిట్ ఆకట్టుకుంటాయి. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎలక్ట్రిక్ కార్లలో టాటా పంచ్ ఈవీ ఒకటిగా వస్తుంది. ఈ కారు కూడా వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది. టాప్-ఆఫ్-రేంజ్ ట్రిమ్లో వెంటిలేటెడ్ సీట్లతో వస్తుంది.

## అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు



**పెద్దపల్లి,ఏప్రిల్17(నినాదం న్యూస్):**
అట్టహాసంగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు గురువారం రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు.పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం నిర్వహించారు.గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ,నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు.కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు.ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని,దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని,మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు.ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్,అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



**మంథని టౌన్ ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** రామగుండం తహసిల్దార్ గా పనిచేస్తూ ఇటీవల బదిలీ పై వచ్చి మంథని తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామిని మీసేవ నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షుడు అట్టెం రాజు ఆధ్వర్యంలో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గురువారం మంథని తాసిల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ మీసేవ ఆపరేటర్లు ప్రయాకర్రావు చంద్ర శేఖర్(శ్యామ్), పుప్పాల సతీష్, బండారి రమేష్, పార్షవేన సతీష్, మేడి వెంకటేశ్వర్లు, మేడి జగన్, కాయితోజు సాయి కిరణ్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**మంథని ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):**
మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన మామిడి రాజేశం అనే వ్యక్తికి సంబంధించిన బర్రె విద్యుత్ షాక్ తో గురువారం మృతి చెందింది. దీని విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వపరంగా సాయం అందేలాగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఉక్కుపాదం

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 17(నినాదం న్యూస్ ):**
రోడ్డుపై వాహనం నిలిపిన, తప్పుడు దారిలో నడిపిన, హెల్మెట్ ధరించకపోయిన, సిగ్నల్ జంప్ చేసిన, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయిన పోలీసులు జరిమానా విధిస్తున్నారు. దీంతో వాహనదారులు జరిమానాలు తప్పించుకోవడానికి నెంబర్ ప్లేట్లపై కొన్ని అంకెలు చెరిపివేయగా, కొందరు పూర్తిగా కనిపించకుండా చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరుగుతే బాధితులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. దీంతో శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, ఎస్సై సంతోష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తున్నారు. నెంబర్ ప్లేట్ వాహనాలను గుర్తించి వారికి అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. వాహన దారులు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనదారులు తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు.




## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 17(నినాదం న్యూస్):**
విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీరాంపూర్ లోని విశ్వశాంతి హైస్కూల్ కరస్పాండెంట్ జక్కెన రమేష్, ప్రిన్సిపాల్ జహీదా బేగం అన్నారు. గురువారం విశ్వశాంతి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని చెప్పారు. మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. వీటితో పాటు సైన్స్ ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి టాలెంట్ గుర్తించేందుకు సాధన చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు(సర్టిఫికెట్స్) ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## రెండవ అదనపు జిల్లా కోర్టు ఏజీపీగా రేణుకాదేవి

**హుజూర్ నగర్, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):**
హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా స్థానిక న్యాయవాది శ్రీనివాసుల రేణుకా దేవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపి గా కొనసాగుతున్నారు. ఇక నుండి రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి కూడా ఆమె ఏజీపీగా వ్యవహరించి తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు తన విధులను నిర్వర్తించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. కాగా ఆమె నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, బుడిగ నరేష్, పసుపులేటి వీరు, మునగపాటి గోపీనాథ్, గొట్టే ప్రశాంత్, ప్రదీప్తి, శ్రీలక్ష్మి, రమాదేవి, దీపిక, సంధ్య హర్షం వ్యక్తం చేశారు.



# రైతు సంక్షేమమే ధ్యేయంగా కొనుగోలు కేంద్రాలు

- గింజ కటింగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం
- త్వరలో డి 86 కాలువల పూడిక తీత
- రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 17(నినాదం న్యూస్):**
రైతు సంక్షేమమే ధ్యేయంగా ఐకెపి సహకార సంఘాల ఆధ్వర్యం లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు అన్నారు. గురువారం సుల్తానా బాద్ మండలం చిన్నకల్వల సింగిల్ విండో ఆధ్వ ర్యంలో దేవుని పల్లె,కొదురుపాక,నారాయణపూర్ , చిన్నకల్వల గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలి సి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ, గత ప్రభుత్వం వరివేస్తే ఊరి అని అన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలకు 5వం దల బోనస్ ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తుందన్నా రు. ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లే కుండా చూస్తామని పేర్కొన్నారు. ఒక్క గుంట కూ డా ఎండిపోకుండా పంటలకు నీళ్లు అందించమని అన్నారు. ఈ పంటలకు సైతం సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుం దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గౌరవం పెరిగిందని తె లిపారు. సీడ్ వడ్లకు, పంటలకు డిమాండ్ పెరిగిం దన్నారు. రైతులు కచ్చితంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో పొందు పరిచిన ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నకల్వల సింగల్ విండో సొసైటీ పరిధి లోని 9 గ్రామాల లోని 920 మంది రైతులకు కాంగ్రె స్ సర్కార్ అదనంగా అందిస్తున్న బోనస్ ద్వారా (2,58,5 4,0 00/-) 2 కోట్ల 58 లక్షల 54 వేల రూ పాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరి గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు దేవరనేని మోహన్ రావు, చిలు క సతీష్, సీఈవో వడ్ల కొండ రమేష్, మాజీ మార్కె ట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ ఎంపీటీసీ పన్నాల రాములు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు, మా ధవ రావు, కొండల్ రావు, సాగర్ రావు, అభినయ్ గౌడ్,మేకల పోచాలు, శ్రీనివాస్ గౌడ్,శ్యామ్ సుంద ర్ రెడ్డి, తిరుపతి గౌడ్, అజయ్, లింగయ్య,సింగిల్ విండో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని ఏప్రిల్ 17( నినాదం న్యూస్):**
రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో మంథని మండలం ఎక్లాస్ పూర్, గంగాపురిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. సన్నచిన్నకారు రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా, సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందని అన్నారు.అంతేగాకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందరు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని తూకం వేయించి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే వెనువెంటనే ట్యాబ్ లో ధాన్యం వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గత సీజన్ లో మాదిరిగానే ఈ సీజన్ లో కూడా సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు.



గత ప్రభుత్వంలో క్వింటాల్ కు 2 నుంచి 4కిలోల తరుగు తీసేవారని, తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, అధికార యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజబాబు, కొత్త శ్రీనివాస్, దేవళ్ళ విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ముసుగుల సురేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మూల పురుషోత్తం రెడ్డి, అజీంఖాన్, కుడుదుల వెంకన్న, గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, బూడిది శంకర్, ఊట్ల అనిల్, సేమంతుల ఓదెలు, బాస అశోక్, పెంటరి రాజు, ఎరుకల రమేష్, నామని సుగుణ, లైసెట్టి రాజు, ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్, కొట్టె రమేష్, సహకార శాఖ మానిటరింగ్ అధికారి పి. సురేందర్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై హాస్పిటల్ సిబ్బందికి అవగాహన

**మంథని టౌన్ ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :**
అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం మంథని పట్టణంలోని మాతా శిశు హాస్పిటల్ , ప్రభుత్వ హాస్పిటల్ , రేనే హాస్పిటల్ సిబ్బందికి , పేషంట్లకి మంథని అగ్నిమాపకాధికారి శివశంకర వరప్రసాద్ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలో అగ్నిమాపక నివారణ కరపత్రా లను పంచుతూ ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు నివారణ చర్లపై తగు సూచనలు ఇచ్చారు. మంటలు ఎగిసి పడుతున్న సమయంలో ఎలా అదుపు చేయాలో ప్రమాదాల బారిన పడకుండా తమను తాము ఎలా రక్షించుకోవాలో అనే అంశాలపై పలు సూచనలు చేశారు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక కార్యాలయానికి 8712699204 సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో లీడింగ్ ఫైర్ మన్ మేడ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, రఘు, డ్రైవర్ రమేష్, నాగరాజు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కల్పించడమే పోలీస్ ప్రజా భరోసా లక్ష్యం

- ప్రతి గ్రామ చరిత్ర పోలీస్ స్టేషన్ కార్డుల్లో ఉంటుంది
- అదనపు ఎస్పి నాగేశ్వరరావు

**హుజూర్ నగర్ ఏప్రిల్ 16 ( నినాదం న్యూస్):**
మారుమూల ప్రాంతాల ప్రజలకు పోలీస్ సేవలు చేరువ చేసేందుకు పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణులను సన్మార్గంలో నడిపించడం కోసం ప్రతీ బుధవారం పోలీస్ ప్రజా భరోసా పేరిట అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం రోజున జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగగిరి గ్రామంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పి నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి సూర్యాపేట జిల్లాలో పోలీస్ ప్రజా భరోసాను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా ఉద్దేశమన్నారు. నేరాల్లో చిక్కుకుంటే యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంలో విదేశాలకు వెళ్లడం, పైచదువుల విషయంలో సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రతీ గ్రామ చరిత్ర పోలీస్ స్టేషన్ కార్డుల్లో ఉంటుందని పౌరులందరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతీ బుధవారం ఒక్కో పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని డీఎస్పీ, సీఐ,ఎస్ఐ ఈ కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై ముత్తయ్య, మట్టంపల్లి ఎస్సై బాబు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## భూవివాదాలు లేని రాష్ట్ర ఏర్పాటుకు భూభారతి చట్టం

**చింతపల్లి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్) :** భూ వివాదాలు లేని రాష్ట్ర ఏర్పాటు కోసం భూభారతి చట్టం ఎంతగానో తోడ్పడుతుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం 2025,పై జిల్లాలోనే ప్రప్రథమంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భూ వివాదాలు లేని నియోజకవర్గంగా దేవరకొండ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుం దన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి అవకాశం లేదని, ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం తో రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు.అంతేకాక గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించను న్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగు తుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న బియ్యం పంపిణీ ,వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,, వీటన్నిటిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభా రతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే ధరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి ధరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు రుణాలకు వెళ్ళిన ప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన లేదన్నారు.



## పౌష్టికాహార ప్రాధాన్యత పై అవగాహన



**చింతపల్లి, ఏప్రిల్ 17(నినాదం న్యూస్) :**
పోషణ పక్షం లో భాగంగా పౌష్టికాహార ప్రాధాన్యతపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీదేవి, సిడిపిఒ సక్కు భాయి, లు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇక్బాల్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు వనం పద్మ, ఆశ వర్కర్లు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడి బియ్యం వేడుకలు



**చింతపల్లి, ఏప్రిల్ 17( నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మండల కేంద్రంలోని మహిళలు వడి బియ్యం వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని శ్రీ రాజేశ్వరి దేవి అమ్మవారికి స్థానిక మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వడిబియ్యం వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రతి మాసంలో వడిబియ్యం వేడుకలను నిర్వహిస్తున్న మహిళలను గ్రామ ప్రజలు అభినందించారు.

## భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలు పరిష్కారం

**-కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**హుజూర్ నగర్ (గరిడేపల్లి) ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):**
భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమం లో జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ)నియమించబోతున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలా లలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదు పరి ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్క డ భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతాం ని తదుపరి జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు.

# సర్వే ప్రక్రియకు డీజీపీఎస్ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుంది

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, ఏప్రిల్ 17 (నినాదం న్యూస్):** డిజిపిఎస్ పరికరం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.16.78 లక్షల విలువ గల డిజిటల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిపిఎస్) పరికరాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కుసుమ కుమారికి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతికత వినియోగంతో సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయవచ్చని అన్నారు. జిల్లాలో పరిశ్రమలు, రహదారుల నిర్మాణం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయడానికి డిజిపిఎస్ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం సాయంతో సర్వే ప్రక్రియ మరింత సులభతరం, ఖచ్చితంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. సిబ్బందికి ఇది మరింత సౌలభ్యాన్ని కలిగిస్తుందని ప్రాధాన్యతను గమనించి సర్వేలో వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడి కుసుమ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల నివేదికను వెంటనే అందించాలి..**

అకాల వర్షాలకు దెబ్బ తిన్న వ్యవసాయ, వాణిజ్య పంటల నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. గురు వారం ఐడిఓసి కార్యాలయంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నివేదిక రూపకల్పనపై వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టం అంచనాలు ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందచే యుటకు ప్రభుత్వానికి నివేదికలు పంపను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ పాల్గొన్నారు.



# నినాదం కథనంతో కదిలిన అధికారులు

- గల్లీలో తిరుగుతూ పరిస్థితిని తెలుసుకున్న అధికారులు
- సింగిల్ ఫేస్ మోటారు బిగించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**కొడంగల్, ఏప్రిల్,17 (నినాదం న్యూస్) :** తాగు నీరు అందక గ్రామస్థుల ఇక్కట్లు అని గురువారం రోజు నినాదం పత్రికలో వచ్చిన కథనంతో ఎట్టకేలకు అధికారులు గ్రామానికి చేరుకుని, పరిస్థితి ని గమనించారు. దౌల్తాబాద్ మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామంలో గత ఆరు రోజులుగా త్రాగునీరు అందడం లేదని, మహిళలు సమీపంలో ఉన్న వ్యవసాయ బోరు మోటార్ ల నుండి నీళ్ళు తెచ్చుకుంటున్నారనీ, అధికారులు స్పందించి సమస్య తీర్చాలని నినాదం పత్రికలో వచ్చిన వార్తను తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారి, మిషన్ భగీరథ అధికారులు సుల్తాన్ పూర్ గ్రామానికి చేరుకుని, ఏ వార్డులో నీరు అందడం లేదోనని అక్కడి ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రథమ కర్తవ్యంగా ఎట్టకేలకు సింగిల్ ఫేస్ మోటారు బిగించారు.దీంతో గ్రామ ప్రజలు కొంత ఉపశమనం కలుగుతుందనీ భావిస్తున్నారు.దీంతో పాటు మిషన్ భగీరథ వాటర్ కూడా ప్రతిరోజూ ఇవ్వండనీ మిషన్ భగీరథ అధికారులకు ప్రజలు విన్నవించుకోగా వేసవి కాలం కారణంగా భూగర్భజలాలు అన్నిచోట్లా అడుగంటుతున్నాయనీ, మిషన్ భగీరథ వాటర్ మనకు రావాల్సిన చోట నుండి లిమిట్ గానే వస్తున్నాయనీ, అయినప్పటికీ సుల్తాన్ పూర్ గ్రామానికి పంపించేందుకు కృషిచేస్తామనీ, మరో త్రీఫేస్ మోటార్ కూడా త్వరలోనే బిగిస్తామని, గ్రామంలో నీటిఎద్దడి నివారించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని అధికారులు తెలిపారు.


త్రాగునీరు అందక గ్రామస్తుల ఇక్కట్లు



# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి గొప్ప చట్టం


- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- హసన్‌పర్తిలో అవగాహన సదస్సు

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శిం చారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చాలామంది నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాల న్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్పై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహరెడ్డి ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పోరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.




NINADAM CINEMA


# రజనీ కూలీకి తెలుగులో డిమాండ్





సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీక్రి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.

# కేరళ సినిమా అవార్డుల ప్రదానం

## - ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు




తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకు న్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆదు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భు తంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసిం ది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.



# ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన


జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.

# ఓటిటిలోకి వచ్చేసిన శివంగి చిత్రం

యంగ్ హీరోయిన్ ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శివంగి'. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చి.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ థ్రిల్లర్ మూవీలో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎలాంటి ప్రకటన లేకుండా ఈ మూవీ అనూహ్యంగా అప్పుడే ఓటీటీలోకి వచ్చింది.



'శివంగి' మూవీ గురువారం నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళ్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆహా ఓటీటీ సంస్థ వెల్లడించింది.. 'ఒకరోజు. జీవితాంతం పోరాటం. సత్యభామ కథ మిమ్మల్ని ప్రతిదానికి ప్రశ్నించేలా చేస్తుంది. అది హత్యా లేక ఆత్మ హత్యా?' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.



# ఓదెలకు సీక్వెల్‌గా.. ఓదెల-2 మూవీ

**అరంధతి, అఖండల కలయికలా సాగినకథ**

మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. -క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం విడుదలయ్యింది. ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్ళైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ. ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు చేశారు. ద్వితీయార్థం పూర్తిగా భైరవి ÷ఎ తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741